www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 72 సోమవారం, డిసెంబర్ 08, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## నిన్నటి వరకు ఒక లెక్క రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత

# మరో లెక్క



**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రజలకు ప్రజాపాలన రెండేళ్ల విజయోత్సవ సందరరేగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రెండేళ్ల క్రితం నిండు మనస్సుతో కాంగ్రెస్‌ను ఆశీర్వదించారన్న సీఎం అహర్నిశలూ శ్రమించి రాష్ట్రాన్ని శిఖరాగ్రాన నిలిపేందుకు శ్రమించానని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.? గతపాలనలో కొనఊపిరితో ఉన్న యువతకు ఉద్యోగాలతో కొత్త ఊపిరి పోశామన్నారు. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టామని పునరుదౌటించారు. రుణమాఫీతో రైతుకు అండగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఆ పథకాలన్నీ సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలు : స్త్రీలకు ఆర్థికమద్దతు ఇచ్చి వ్యాపార రంగంలో నిలిపామని పేర్కొన్నారు. కులఃగ్వేతో బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్షలను నెరవేర్చి నట్లుగా సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పేర్కొన్నారు. 2047 నాటికి తెలంగాణ ఎలా ఉండాలో మార్గదర్శకపత్రం సిద్ధం చేశామ న్నారు. భారత గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణను మార్చేందుకు సర్వం సిద్ధం చేసినట్లుగా వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని రేవంత్ రెడ్డి అభివరించారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం, రూ.500 కే గ్యాస్, సన్న ధాన్యానికి రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే గొప్ప పథకాలన్నీ ఈ రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలని రేవంత్ రెడ్డి అన్నారు."జాతి కోసం, ప్రజాహితం కోసం, గొప్ప కలలు కనాలంటే చాలా ధైర్యం ఉండాలి. గొప్ప కార్యాలను చేసేందుకు, మహా సంకల్పం కావాలి. సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం నాకు ఆ ధైర్యాన్ని ఇచ్చి తమ ఓటుతో గెలుపు సంకల్పాన్ని ఇచ్చి నిండు మనస్సుతో ఆశీర్వదించినటువంటి తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు హ ృదయపూర్వక ధన్యవాదాలు. ఈ రెండేళ్ల ప్రస్థానంలో అహర్ని శలూ అవనిపై తెలంగాణ రాష్ట్రాన్ని శిఖరాగ్రాన నిలిపేందుకు తపనతో శ్రమించాను. గత పాలన శిథిలాల కింద కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరిని పోశాం. రుణభారంతో వెన్ను విరిగిన రైతన్నకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపాం." – సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ఇప్పటి వరకు ఒక లెక్క రేపటి తర్వాత మరోలెక్క : స్వతంత్ర భారత ప్రయాణం వందేళ్ల మైలురాయికి చేరే సందరరే 2047 నాటికి మన తెలంగాణ ఎట్లుండాలి ఎక్కడ ఉండాలనే విషయాలపై లోతైన మథనంతో మార్గదర్శక పత్రం సిద్ధం చేశామని రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పేర్కొన్నారు. గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్?కు తాము ప్రాణం పోశామన్నారు. ప్రపంచ వేదిక పై తెలంగాణ రైజింగ్ రీ సౌండ్ చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసినట్లుగా ఆయన ఎక్స్?లో తెలిపారు. భారత దేశ గ్రోత్ ఇంజిన్ గా తెలంగాణను మార్చడానికి సర్వం సిద్ధం చేశామన్నారు.భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని రేవంత్ రెడ్డి అభివరి?ంచారు. నిన్నటి వరకు ఒక లెక్క రేపటి "తెలంగాణ గ్లోబల్ సమ్మిట్" తర్వాత మరో లెక్క అని వ్యాఖ్యానించారు. నిన్న, నేడు, రేపు మీ ఆశీర్వాదమే నా ఆయుధని ప్రజలనుద్దేశించి అన్నారు. ప్రజల ప్రేమాభిమానాలే తనకు సర్వం మీ సహకారమే నాకు సమస్తమని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు తెలంగాణ రైజింగ్‌కు తిరుగు లేదన్న ఆయన అందరికి ప్రజా పాలన రెండేళ్ల విజయోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు.

## హిందూ దేవుళ్లపై రేవంత్‌రెడ్డికి

# ఎందుకంత కోపం



**ఢిల్లీ, డిసెంబరు7 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. (ఆదివారం) ఢిల్లీ వేదికగా ఆయన మీడియాతో మాట్లాడారు. రెండేళ్లు పూర్తి చేసుకున్నందుకు కాంగ్రెస్, రేవంత్‌రెడ్డికి కంగ్రాట్యులేషన్స్ తెలిపారు. ఈ రెండు సంవత్సరాల్లో బాగా సంపాదించుకున్నారని ఆరోపణలు చేశారు. చాలా పద్ధతిగా అవినీతి జరిగిందని, మంత్రులు వాళ్ల బంధువులు, రేవంత్ బంధువులు బాగా సంపాదించారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రజా వంచన చేసిందని ఆక్షేపించారు. ఇచ్చిన ఒక్క హామీని కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు ఎంపీ అరవింద్.తెలంగాణలో 793 మంది రైతుల ఆత్మహత్య.తెలంగాణలో ఇప్పుడు నిరుద్యోగ సమస్యతో పాటు.. ఉద్యోగుల సమస్య కూడా ఉందని తెలిపారు. హిందూ దేవుళ్లపై రేవంత్‌రెడ్డికి ఎందుకంత కోపమని నిలదీశారు. కాంగ్రెస్ అంటే ముస్లింలని రేవంత్‌రెడ్డి అన్నారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు జైల్లో వేయడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. రేవంత్‌రెడ్డి లిల్లీపుట్‌లాగా ఉన్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో 793 మంది రైతులు రెండు సంవత్సరాల్లో ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కో అన్నదాతపై లక్షకు పైగా అప్పు ఉందని వివరించారు. రైతు రుణమాఫీ చేయలేదని, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు ఎంపీ అరవింద్.బేధాభిప్రాయాలు లేవు.బీజేపీ నేతల మధ్య ఎలాంటి బేధాభిప్రాయాలు లేవని స్పష్టం చేశారు. తాము అంతా ఒక్కటేనని.. తమ పార్టీ నేతల మధ్య సఖ్యత ఉందని క్లారిటీ ఇచ్చారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావుకు, తనకు మంచి సన్నిహితం ఉందని వివరించారు. రామచంద్రరావు తనకు పెద్దన్న లాంటి వారని, ఆయన అధ్యక్షతన రాష్ట్రంలో పార్టీ బలపడుతోందని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో తాము అధికారంలోకి వస్తామని ఎంపీ ధర్మపురి అరవింద్ ధీమా వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్‌కి కేంద్ర మంత్రి

# కిషన్ రెడ్డి ఛాలెంజ్



**హైదరాబాద్, డిసెంబర్ 07:** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు తేడా లేదని.. ఈ రెండు కుటుంబ, అవినీతి పార్టీలేనని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని.. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలను నిలదీయాలంటూ తెలంగాణ ప్రజలకు ఈ సందర్భంగా జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో నెరవేర్చని హామీలను పేర్కొంటూ ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ ధర్నాలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లా డుతూ.. తెలంగాణ మిగుల రాష్ట్రం కాస్తా అప్పుల రాష్ట్రంగా మారిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలన మనం చూశామని.. ఈ కేసీఆర్ కుటుంబ పాలన ఎంత అవినీతి చేసిందో అందరికి తెలుసునని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం తెచ్చుకున్న ఈ ప్రత్యేక రాష్ట్రం కేసీఆర్ కుటుంబం చేతిలో ఆనాడు బందీ అయిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు అయిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన పేరుతో దినోత్సవాలు నిర్వహిస్తున్నారంటూ సీఎం రేవంత్‌పై మండిపడ్డారు.ప్రజలకు ఏం చేశారని ఈ ఉత్సవాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజలకి ఇచ్చే సన్న బియ్యానికి సైతం కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుందని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి వివరించారు. రేవంత్ రెడ్డి వచ్చారంటూ కాస్తా వ్యంగ్యంగా అన్నారు. పాలనలో మార్పు లేదు.. దోపిడీలో మార్పు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన నిప్పులు చెరిగారు. మీరు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు.. ఈ రెండేళ్లలో అమలు చేస్తే.. ఇందిరాపార్క్ వద్ద తనతో చర్చకు వస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఛాలెంజ్ విసిరారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతుందని.. అధికారంలోకి వస్తే బెల్ట్ షాప్‌లు రద్దు చేస్తామన్నారని.. ఎందుకు వాటిని రద్దు చేయలేదని సందేహం వ్యక్తం చేశారు. కుటుంబాలను రోడ్ మీద పడేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

## క్రీడల్లో యువత
### మరింతగా రాణించాలి



**బేగంపేట్:** జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో రాణించే విధంగా మరింత శ్రమించాలని మాజీ మంత్రి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యా దవ్ సూచించారు. అమీర్‌పేట్ డివిజన్ బల్కంపేటలో హనుమాన్ వ్యాయామశాలకు చెందిన యువకులు, విద్యార్థులు, ఇటీవల జరిగిన పోటీలలో బంగారు, వెండి పథకాలు సాధించారు. ఆదివారం వ్యాయామశాల నిర్వహకులు రాజు అధ్వర్యంలో వెస్ట్ మారేడ్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పథకాలు సాధించిన వారిని ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తమ వ్యాయామ శాలకు చెందిన పలువురు వివిధ విభాగాల్లో పథకాలు సాధించారని రాజు ఎమ్మెల్యేకు వివరించారు. గత నెలలో జియాగూడలో నిర్వహించిన రెజ్లింగ్ పోటీలలో మణికంఠ 75 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్, 70 కిలోల విభాగంలో బన్నీ సిల్వర్ మెడల్ అదేవిధంగా పవర్ లిఫ్టింగ్‌లో శ్రవణ్‌కుమార్ గోల్డ్ మెడల్ సాధించినట్టు తెలిపారు మెడల్స్ సాధించారు.

## నెహ్రూపై మోదీ చెప్పేవన్నీ

# అబద్ధాలే




**హైదరాబాబాద్:** దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై అబద్ధాలు చెబుతూ చరిత్రను మార్చేందుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని టీపీసీసీ కార్యని ర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి ఆరోపించారు. ఆ కుట్రలను సోనియా గాంధీ తీవ్రంగా ఖండించార న్నారు. సోనియగా, రాహుల్ గాంధీల నాయక త్వంలో తాము సైనికుల్లా పనిచేస్తామని, వారి ఆదర్శాలను గాంధీ భావజాలాన్ని తమ భుజాన మోస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నెహ్రూ పాలనలో జరిగిన మంచిని.. మంచి అని చెప్పే గుణం బీజేపీకి లేకపోవడం దురదృష్టకరమన్నారు.శనివారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ.. గాంధీ, నెహ్రూలు స్వాతంత్ర్యోద్యమం నడిపారని, దేశ ప్రజలు బానిసలుగా ఉండొద్దన్నదే సింగిల్ అజెండాగా చేసుకుని ముందుకు సాగారని పేర్కొన్నారు. మోదీ ఎన్ని అబద్ధాలు చెప్పినా నెహ్రూ చరిత్ర మార్చలేరన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పుట్టిన పార్టీ బీజేపీ అని చెప్పారు. మోదీ తన రాజకీయ జీవితంలో ప్రధాని కావాలన్న లక్ష్యంతోనే పని చేశారన్నారు. మోదీ మాదిరిగా ప్రధాని అవ్వాలన్న లక్ష్యాలు పెట్టుకుని స్వాతంత్ర ఉద్యమాల్లో పాల్గొన్న వ్యక్తి నెహ్రూ కాదని తెలిపారు. దేశ చరిత్రలో నెహ్రూ, గాంధీ కటుంబాలు చేసిన త్యాగాలూ ఉండొద్దని కుట్ర చేస్తున్నారన్నారు. ప్రజల మద్దతుతో ఆయన దేశానికి తొలి ప్రధాని అయ్యారని చెప్పారు.స్వాతంత్ర్యానికి ముందు దేశంలో ప్రజలకు సరిపడా తిండి గింజలు పండేవి కావన్నారు. ఆ స్థాయి నుంచి ప్రజలకు తిండి గింజలు దొరకడమే కాకుండా పొరుగున 200 దేశాలకు ధాన్యం ఎగుమతి చేసే స్థాయికి మన వ్యవసాయం అభివద్ధి సాధించిందంటే అది నెహ్రూ ఘనతేనని కొనియాడారు. స్వాతంత్ర్యోద్యమంలో బీజేపీ, మోదీల పాత్ర ఏముందని ప్రశ్నించారు. ఆ పార్టీ సింగిల్ అజెండా రామాలయమేనన్నారు. శ్రీరాముని ఆలోచనలు, ఆదర్శాలను పరిగణనలోకి తీసుకుని నెహ్రూ పరిపాలించారని తెలిపారు.

## డిసెంబర్ 9న ఘనంగా విజయ్ దివస్

# జరుపుకోవాలి



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివస్'గా ఘనంగా నిర్వహించుకోవాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం పార్టీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజని, కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజని కేటీఆర్ గుర్తుచేశారు. నవంబర్ 29న 'దీక్షా దివస్'ను విజయవంతం చేసినట్లుగానే కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా 'విజయ్ దివస్' పేరుతో పండుగలా జరుపుకోవాలన్నారు. డిసెంబర్ 9న 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు.. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఒక రూపం వచ్చిందని కేటీఆర్ తెలిపారు. అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారి స్మరించుకుంటూ, ఆనాడు కేసీఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును సంబరంగా నిర్వహించుకోవాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అందరూ బిజీగా ఉన్నందున, గ్రామాల్లో కాకుండా కేవలం నియోజకవర్గ కేంద్రాల్లో మాత్రమే ఈ కార్యక్రమాలను నిర్వహించాలని కేటీఆర్ స్పష్టం చేశారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు

# హరీశ్‌రావు కీలక లేఖ



**హైదరాబాద్, డిసెంబరు7 :** తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. అయితే, ఈ రెండేళ్లలో అసెంబ్లీ నిర్వాహణలో చోటుచేసుకున్న తీవ్రమైన వైఫల్యాలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్పీకర్‌కు (ఆదివారం) బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. అసెంబ్లీ ప్రతిష్ఠను, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటంలో జరుగుతున్న పొరపాట్లను ఆ లేఖలో ఎండగట్టారు హరీశ్‌రావు.శాసనసభ పనిదినాలు గణనీయంగా తగ్గిపోవడంపై అసహ నం వ్యక్తం చేశారు. రూల్ 12 ప్రకారం సభా కార్యకలాపాలకు అవసరమైనన్ని రోజులు సభను నిర్వహించాల్సి ఉన్నా, అది జరగడం లేదని పేర్కొన్నారు. అలాగే, సరైన కారణాలు లేకుండా సభను తరచూగా, హఠాత్తుగా వాయిదా వేయడం సభా సమయానికి సంబంధించిన రూల్ 13తో పాటు వాయిదా పద్ధతులకు సంబంధించిన రూల్ 16లకు విరుద్ధమని తెలిపారు హరీశ్ రావు.సభలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సభ్యులకు ఉన్న ప్రధాన క్వశ్చన్ అవర్, జీరో అవర్ నిర్వాహణలో నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెం బ్లీ సమావేశాలు ముగిసినా, కమిటీల పని మాత్రం ఆగకూడదని రూల్ 227 స్పష్టంగా చెబుతో ందని, లేకపోవడం వల్ల ప్రభుత్వ పనితీరుపై పర్యవేక్షణే లేకుండా పోయిందని తెలిపారు.

## సింహాద్రి అప్పన్న సేవలో

# విరాట్ కోహ్లీ




**విశాఖ, డిసెంబర్ 07:** సింహాద్రి శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామిని టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ దర్శించుకున్నారు. ఆయనతో పాటు యంగ్ ప్లేయర్ వాషింగ్టన్ సుందర్ కూడా ఉన్నారు. అంతకు ముందు ఆలయ అధికారులు కోహ్లీకి, సుందర్ కు స్వాగతం పలికారు. వారికి అప్పన్న స్వామిని దర్శించేందుకు ఏర్పాట్లు చేశారు. విరాట్ కోహ్లీ ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకొని బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశాడు. గర్భగుడిలోని అప్పన్న స్వామిని దర్శించుకొని పూజలో పాల్గొన్నాడు. దర్శనానంతరం వారికి అర్చకులు వేదాశీర్వచనం చేశారు. స్వామి వారి చిత్రపటం, తీర్థప్రసాదాలను విరాట్, సుందర్ లకు అధికారులు అందజేశారు.ఇక భారత క్రికెటర్ల కోహ్లీ, వాషింగ్టన్ సుందర్ రాకతో అప్పన్న ఆలయంలో కాసేపు సందడి నెలకొంది. క్యూలైన్లలో ఉన్న భక్తులు కోహ్లీని చూసి.. తెగ సంబరపడ్డారు. కొందరు దూరం నుంచి సెల్ఫీలు సైతం తీసుకున్నారు. ఇక విశాఖ వేదికగా జరిగిన మ్యాచ్ విషయానికి వస్తే. ఈ సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసినందుకు విరాట్ కోహ్లీకి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. విశాఖలో విరాట్‌కు మంచి రికార్డు ఉంది. సింహాద్రి అప్పన్న ఆశీస్సులు ఎప్పుడూ కోహ్లీకి ఉండాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# అధికారులే నా భవనానికి అండ దండ...

**- అక్రమ నిర్మాణం చేస్తున్న ఓ నిర్మాణదారుడు వ్యాఖ్యలు - అనుమతులు రద్దు చేసిన... యదేచ్ఛగా నిర్మాణం**











**కూకట్ పల్లి : డిసెంబర్ 7 (పీపుల్స్ న్యూస్)** ప్రభుత్వ వ్యవస్థలలో పనిచేస్తున్న అధికారులు అక్రమ సంపాదన వలన ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా.. మరోవైపు ప్రాణ నష్టాలు జరుగుతున్న ఘటనలు తరచూ కనిపిస్తూనే ఉన్నాయి. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలోనైతే ఇలాంటి ఘటనలు కోకొల్లలు ఉన్నాయి. మూసాపేట సర్కిల్ పరిధిలోని 6-2-100/3 ఇంటి నెంబర్ లో ఓ నిర్మాణదారుడు ఎలాంటి అనుమతి లేకుండానే ఒక భారీ సెల్లార్, ఐదు అంతస్తుల కమర్షియల్ నిర్మాణం శరవేగంగా నిర్మిస్తున్నాడు. మొదట నిర్మాణదారుడు రెండు అంతస్తుల నిర్మాణానికి అనుమతులు తీసుకొని ఏకంగా భారీ సెల్లార్, ఆపై 5 అంతస్తులు అక్రమ నిర్మాణం చేయడంతో సర్కిల్ 23 టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులను రద్దు చేశారు. కానీ సదరు నిర్మాణదారుడు మాత్రం నిర్మాణాన్ని ఏమాత్రం ఆపకుండా పనులు ప్రారంభిస్తున్నాడు.

### అధికారులతో మాట్లాడుకున్నా...

సర్కిల్ 23 మూసాపేట్ పరిధిలోని బాలానగర్ ప్రధాన రహదారికి సమీపంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం యజమాని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడమే కాకుండా, తనకు టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడుకున్నారని, వారి అనుమతి మేరకే నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ప్రజలకు చెబుతున్నాడు. గతంలో ఈ నిర్మాణ అనుమతులను అధికారులు రద్దు చేయగా... తాను మాత్రం అధికారుల అండదండలతోనే నిర్మాణాన్ని కొనసాగిస్తున్నట్లు బహిరంగంగానే చెబుతున్నాడు. ఇలా అక్రమ నిర్మాణాలకు అండదండగా నిలుస్తున్న అధికారులపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. బాధ్యత కలిగిన టౌన్ ప్లానింగ్ అధికారులుగా వ్యవహరించకుండా అక్రమ నిర్మాణదారుడుతో కుమ్మక్కై అక్రమ సంపాదనకు అలవాటపడడం మంచిది కాదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇక్కడ నిర్మించే నిర్మాణం పూర్తిస్థాయిలో కమర్షియల్ గా నిర్మాణం అవుతోంది. షాపులు నిర్వహణ కోసం భారీ షట్టర్లను నిర్మాణం ఇప్పటికే పూర్తిస్థాయిలో నిర్మించారు.

### ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది...!

గత తాలూకా అక్రమ నిర్మాణాల పరంపర గమనిస్తే... సెల్లార్లతో అనేకమంది ప్రాణాలను పోగొట్టుకున్న ఘటనలు ఉన్నాయి మరోవైపు ఎలాంటి కార్మికులకు రక్షణ లేకుండా వారి ప్రాణాలను ఫణంగా పెట్టి ఐదు ఆరు అంతస్తుల ఎత్తులో పనులు చేయిస్తూ ప్రాణాలు వదులుతున్న ఘటనలు కనిపిస్తున్నాయి . ఇటీవల సనత్ నగర్ ఈఎస్ఐ ఆసుపత్రి లో జరిగిన సంఘటనే ఇందుకు ఒక ఉదాహరణ. నిర్మాణదా రుడు కార్మికులకు ఎలాంటి భద్రత కల్పించకపోవడంతో ఇద్దరు మ ృత్యువాత పడిన ఘటనలు ఆ ప్రాంతవాసులను కంటతడి పెట్టించాయి. అదే గనుక అక్రమ నిర్మాణాన్ని అరికట్టి ఉంటే ప్రాణాలు మిగిలేవి. అధికారులు అక్రమ నిర్మాణాలపై ద ృష్టి పెట్టకుండా డబ్బులు సంపాదన లక్ష్యంగా అక్రమ నిర్మాణాలకు మద్దతు తెలిపితే ప్రజలకు పెను ప్రమా దంతో పాటు, ప్రభుత్వానికి భారీ నష్టం చేకూరుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సర్కిల్ 23 మూసాపేట్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి, సెక్షన్ అధికారులు బాలానగర్ ప్రధాన రహదారికి ప్రక్కన జరుగుతున్న అక్రమ నిర్మాణం పై ద ృష్టి పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఒకసారి అధికారులు అనుమతి రద్దు చేసిన తర్వాత తిరిగి నిర్మాణం చేస్తున్న నిర్మాణదారుడు కి అండగా నిలుస్తున్నది ఎవరని తేల్చాలని ప్రజలు పట్టుబడుతున్నారు.

# వార్డులోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా







**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07(పీపుల్స్ న్యూస్):**వెంకటాపురం లక్ష్మీదేవి పేట గ్రామపంచాయతీ 9 వ వార్డులొ ప్రతి సమస్యకు కృషి చేస్తానని కాంగ్రెస్ మద్దతుగా కడివెండి తిరుపతి అన్నారు శనివారం పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డు తిరుపతి విత్రృతంగా ప్రచారం నిర్వహించి ఓటర్లతో మాట్లాడారు ప్రధానంగా అంతర్గత రహదారులు డ్రైనేజీ సమస్య అర్హులైన వారికి పెన్షన్లు నివాస గృహాల మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వపరంగా రావాల్సిన వడ్డీ లేని రుణాలు వీధిలైట్లు తదితర సమస్యలపై నిధులు రాబట్టి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఒక్క సారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఇలా ఉంటుంది అని చేసి చూపిస్తా తమకు కేటాయించిన గౌను గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను మీరు ఇచ్చే గెలుపుతో పాటు వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారూ

# అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**వెంకటాపూర్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు మూడు వీరేష్ నాయక్**



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07(పీపుల్స్ న్యూస్)**రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులను వార్డు మెంబర్లను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని వెంకటాపూర్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు మూడు వీరేష్ నాయక్ ప్రకటనలో పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు

# కోటగుళ్లలో సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాజు ప్రత్యేక పూజలు





**గణపురం ప్రతినిధి డిసెంబర్ 07 (పీపుల్స్ న్యూస్):**గణపురం ప్రసిద్ధి గాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం ఆరుద్ర నక్షత్రం పర్వదినాన్ని పురస్కరిం చుకొని భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ ఎ.నాగరాజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి అభిషేకం అర్చన నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఉన్నారు.

# ఏకగ్రీవం సర్పంచ్ అభ్యర్థులను సన్మానించిన సీతక్క



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 (పీపుల్స్ న్యూస్):**ములుగు మండలం రాయిని గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఈసం సునీత పెగడపెల్లి గ్రామానికి చెందిన గొల్ల చిన్న కుమార్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం వారిని శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ములుగు జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ మండల నాయకులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# మార్పు కోసం బరిలో "యువత"

**-వార్డు బరిలో బీజేపీ అభ్యర్థులు**
**-అభివృద్ధి, ప్రజాసేవే ప్రధాన లక్ష్యం**









**వెంకటాపూర్(రామప్ప):ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 (పీపుల్స్ న్యూస్)**స్థానిక సంస్థల ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలవుతుండగా రాజకీయ పార్టీలు తమ వ్యూహాలను వేగవంతం చేస్తున్నాయి. ఈ క్రమంలో వెంకటాపూర్ గ్రామపంచాయతీ వివిధ వార్డుల్లో బీజేపీ పార్టీ నుంచి యువ అభ్యర్థులు వార్డు పోటీలోకి దిగడం ప్రస్తుత రాజకీయ వాతావరణంలో చర్చనీయాంశమైంది. మార్పు, అభివ ృద్ధి, పారదర్శకతుఈ మూడు అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకొని యువత ముందుకు రావడం గమనార్హం.

ప్రజాసేవే ప్రధాన ధ్యేయం: బీజేపీ యువ అభ్యర్థులు

వార్డుల్లో ఎదుర్కొంటున్న మౌలిక వసతుల లోపాలు, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు, వెలుతురు సదుపాయం వంటి అంశాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టి ప్రజలకు చేరువ కావాలని అభ్యర్థులు చెబుతున్నారు. పెద్దలు%--%చిన్నలు అన్న తేడా లేకుండా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటామని, వాటి పరిష్కారానికై క ృషి చేస్తామని హామీ ఇస్తున్నారు.

వార్డు రాజకీయాల్లో కొత్త ఉత్సాహం

యువత బరిలోకి దిగడంతో వార్డు స్థాయి రాజకీయాల్లో కొత్త ఉత్సాహం తిరిగి కనిపిస్తోంది. ఇప్పటి వరకు సాంప్రదాయ అభ్యర్థులకే మద్దతు లభించేవి. అయితే ఈసారి యువతా నాయకత్వం ముందుకు రావడం వల్ల ఓటర్లు కూడా కొత్త ఆశలు పెంచుకున్నారు. ఆధునిక ఆలోచనలతో, సోషల్ మీడియా ప్రచారంతో యువ అభ్యర్థులు ప్రతి ఇంటికీ చేరుతున్నారు.

ఇతర పార్టీలలో అలజడి

బీజేపీ యువ అభ్యర్థుల ప్రవేశం ఇతర పార్టీల వ్యూహాలను ప్రభావితం చేస్తోంది. యువతను ఆకర్షించేలా ప్రచార విధానాలు మార్పు చేసుకునే ప్రయత్నం చేస్తున్నాయి. సాంప్రదాయ ఓటు బ్యాంకులు కూడా ప్రభావితం అయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

అభివ ృద్ధిపైనే ద ృష్టి వార్డు స్థాయిలో చిన్న చిన్న సమస్యలు పెద్ద ఇబ్బందులు స ృష్టిస్తున్నాయని, వాటికి శాశ్వత పరిష్కారం కోసం తాము పోటీ చేస్తున్నామని బీజేపీ అభ్యర్థులు చెబుతున్నారు. ప్రజలకు చేరువగా ఉండే నాయకులే కావాలని ఓటర్లు కోరుకుంటున్న నేపథ్యంలో యువత ప్రవేశం ఆశాజనకంగా కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో యువత నాయకత్వం ఎలా మెరుగు చేస్తుంది, వార్డు రాజకీయ దిశ ఎలా మారుతుంది, బీజేపీ అభ్యర్థుల ప్రచారం ఎంతవరకు ప్రజాదరణ పొందుతుంది అన్నది ఇంకా చూడాల్సి ఉంది. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం మార్పు కోసం యువత బరిలోకి రావడం స్థానిక ఎన్నికల్లో కొత్త శకానికి నాంది కావొచ్చు.

# ఎల్లారెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా







**సర్పంచ్ అభ్యర్థి వీరబోయిన దేవేందర్**

**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07(పీపుల్స్ న్యూస్):**ఎల్లారెడ్డిపల్లి గ్రామ అభివ ృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న వీరబోయిన దేవేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అంతకుముందు ఆయన గ్రామంలోని బొడ్రాయి వద్ద కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ... సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామ అభివ ృద్ధియే పనిచేస్తానని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని ఆయన అన్నారు. ఆశతో ఉన్నోడికి అవకాశం ఇస్తే దోచుకుంటాడని, ఆశయంతో మీ ముందుకు వచ్చిన నాకు అవకాశం కల్పిస్తే సేవకుడిగా పని చేస్తానని హామీ ఇచ్చారు. తనది నిరుపేద కుటుంబమని అన్నారు. చిన్ననాటి నుండి కష్టపడి స్వతగా పైకొచ్చిన వాడినని, సర్పంచ్ గా ఒకసారి అవకాశం కల్పిస్తే గ్రామానికి సేవ చేసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ పాలకవర్గం ఏకగ్రీవం







**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికలలో భాగంగా గ్రామస్తులందరూ గ్రామ అభివ ృద్ధి కోసం ప్రభుత్వం నుంచి వచ్చే ఐదు లక్షల ను సద్వినియోగం చేసుకోవాలని సమిష్టి నిర?యంతో శుక్రవారం గ్రామంలోని కుల పెద్దలు అందరూ చర్చించి సర్పంచి ఉపసర్పంచి 7గురు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, పార్టీలకు అతీతంగా గ్రామ అభివ ృద్ధికి దోహదపడాలని నూతనంగాఎన్నుకోబోయే పాలకవర్గం, క ృషి చేయాలని ఆదర్శంగా నిలవాలని గ్రామస్తులు కోరారుసర్పంచ్:- మడి పెల్లి రాజేశ్వరి కుమార్ ఉప సర్పంచ్:- గొర్రె ఓదెలు యాదవ్ (3వ వార్డ్ ) మారపల్లి కుమార్ పోలం పెద్ద లక్ష్మయ్య తక్కల్లపల్లి గీత గుంటి సరస్వతి. నునేటి సమ్మయ్య పోలం మల్లేష్ అల్లం మమత

# మార్కండేయ కాలనీ శివాలయం లో హిందూ సమ్మేళనం..!!



**గోదావరిఖని డిసెంబర్ 7 (పీపుల్స్ న్యూస్):** మార్కండేయ కాలనీ శివాలయం వద్ద ఆదివారం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భగవద్గీత శ్లోకాలు, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహిళలు కోలాటంతో వేడుకకు ప్రత్యేక శోభనీ తెచ్చారు.కార్యక్రమ ప్రధాన వక్త భానుచందర్, ఆర్ఎస్ఎస్ ప్రచారక్ మాట్లాడుతూ, "హిందూ ఐక్యతే దేశ బలానికి పునాది, భారత్ విశ్వగురు స్థానం వైపు దిశా సాగుతోంది" అని పేర్కొన్నారు.ఈ హిందూ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించిన వారిలోహిందూ సమ్మేళనం నిర్వహణ అధ్యక్షులు కరివేదా సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి తోట ప్రవీణ్, అలాగే ఈసంపెల్లి వెంకన్న, రాములు, ఆర్ఎస్ఎస్ నగర కార్యవహా పెడిపెల్లి రామ్మూర్తి, సహ కార్యవహ మంతెన శ్రీనివాస్, ఉమాపతి, అంబటి సతీష్, శివాలయ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి, బందారి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమానికి అధిక సంఖ్యలో హిందూ బంధువులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మద్దిరాల గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా ...!!

### సర్పంచ్ అభ్యర్థి ముక్కెర రాజ మొగిలి.






**గోదావరిఖని డిసెంబర్ 07 (పీపుల్స్ న్యూస్):** మద్దిరాల గ్రామ ప్రజలారా గ్రామం కోసం పాటుపడే వ్యక్తికి ఓటు వేయండి.అన్నీ మీ చేతులలో ఉన్న టీవీ రిమోట్ గుర్తు ఒక్క బటన్‌లోనే!ఇంట్లో టీవీ ఛానల్ మార్చేది రిమోట్ అయితే..గ్రామం ఛాప్టర్ మార్చేది మీ ఓటు! ముక్కెర రాజ మొగిలిగత ఎన్నో సంవత్సరాలుగా గ్రామ సమస్యలను అర్థం చేసుకున్న వ్యక్తి.మాట మించిన పని మాటిచ్చిన తరువాత వెనక్కి తగ్గని వ్యక్తి. రాజ మొగిలి ప్రధాన లక్ష్యాలు.మద్దిరాలలో ఎన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ%–%నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటి సరఫరా యువతకు ఉద్యోగావకాశాలు, నైపుణ్య శిక్షణలు రహదారులు, వీధి దీపాల మెరుగుదల మద్దిరాలను ముందుకు తీసుకెళ్లే నాయకుడు ౧ ముక్కెర రాజ మొగిలి.ఆయన విజన్ ఒకటే “గ్రామం అభివృద్ధి ప్రతి కుటుంబం సంతోషం.”ఈసారి కేవలం ఓటు కాదు%ొ%గ్రామ భవిష్యత్తును మార్చే ఒక నిర్ణయం! టీవీ రిమోట్ గుర్తు%ొ% మీ అభివృద్ధి బటన్!సర్పంచ్ అభ్యర్థిగా ముక్కెర రాజ మొగిలికి టీవీ రిమోట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి.

# మెస్సి ఫ్రెండ్లీ ఫుట్ బాల్ మ్యాచ్ ఏర్పాట్ల పర్యవేక్షించిన డిప్యూటీ సీఎం







**రాచకొండ, డిసెంబర్ 07, (పీపుల్స్ న్యూస్ ) :** లియోనల్ మెస్సి ఫుట్బాల్ మ్యాచ్ కు దేశం నలుమూలల నుంచి అభిమానులు వస్తున్నందున పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సూచించారు. ఈ నెల 13న ఉప్పల్ స్టేడియంలో జరగనున్న మెస్సి ఫ్రెండ్లీ ఫుట్ బాల్ మ్యాచ్ ఏర్పాట్లను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడిషనల్ డీజీ విజయ్ కుమార్, రాచకొండ సిపి సుధీర్ బాబులతో కలిసి ఆయన పర్యవేక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశం నలుమూలల నుంచి వేలాది మంది ఫుట్బాల్ క్రీడాభిమానులు మ్యాచ్ కోసం వస్తున్న నేపథ్యంలో భద్రత, సౌకర్యం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని నిర్దేశించిన సమయం కంటే ముందే అభిమానులు స్టేడియంలోకి చేరుకొని వారి వారి సీట్లలో కూర్చోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. క్రీడా అభిమానులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను రాచకొండ సిపి సుధీర్ బాబు, పోలీస్ అధికారులు, హెచ్ సీఏ అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. మెస్సి మ్యాచ్ కోసం వచ్చి, వెళ్లే మార్గాలు, ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర విఐపి లు వచ్చి వెళ్లే మార్గాలను డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా పరిశీలించారు. మొత్తంగా హాజరవుతున్న అభిమానుల సంఖ్య, సులభంగా వచ్చి వెళ్ళేందుకు ఏర్పాటుచేసిన గేట్ల సంఖ్య, పార్కింగ్ ఫుట్బాల్ క్రీడా అభిమానుల కోసం మెట్రో, ఆర్టీసీ వంటి రవాణా సంస్థల ద్వారా ఏర్పాటు చేస్తున్న రవాణా సౌకర్యాలను ఆయన సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ం

# మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరం


### సైబరాబాద్ పోలీసులు.



**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 07, (పీపుల్స్ న్యూస్ ) :**మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 426 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 323 ద్విచక్ర వాహనదారులు, 17 ఆటోలు, 85 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 368 మంది 35 ఎంజీ/100 ఎంఎల్ నుంచి 200 ఎంజీ /100 ఎంఎల్ మధ్య, 43 మంది 201 ఎంజీ /100 ఎంఎల్ నుంచి 300 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 15 మంది 301 ఎంజీ /100 ఎంఎల్ నుంచి 550 ఎంజీ /100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చను న్నట్లు సంబంధిత పోలీస్ అధికారులు తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత %–%2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హొమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠ శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ఈ నెల 1 నుంచి 6వ తేది లో మొత్తం 410 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 41 మందికి జరిమానా, జైలు శిక్ష, 21 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 348 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# అంతర్గాం గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా....

### సర్పంచ్ అభ్యర్థి గిట్ల శంకర్ రెడ్డి
### సమర్థవంతమైన పాలన ప్రజలకు అందిస్తాం.
### పదవి లేకున్నా గ్రామ పనుల్లో భాగస్వామి అయిన శంకర్ రెడ్డి
### ప్రచారంలో దూసుకుపోతున్న గీట్ల.







**గోదావరిఖని డిసెంబర్ 7 (పీపుల్స్ న్యూస్):** టిటిఎస్ అంతర్గాంలో సర్పంచ్ స్థానానికి పోటీకి దిగుతున్న గీట్ల శంకర్ రెడ్డి టూత్‌పేస్ట్ గుర్తును తన ప్రతీకగా ఎంచుకున్నారు. గ్రామ సమస్యలు, ప్రజల అవసరాలు, మూలస్థాయిలో ఉన్న అనేక లోపాలపై ఎన్నాళ్లుగానో పరిశీలన చేసిన శంకర్ రెడ్డి, ఇప్పుడు వాటిని పరిష్కరించేందుకు ముందుకు వచ్చారు“గ్రామం మారాలంటే నాయకత్వం మారాలి” – శంకర్ రెడ్డి అభిప్రాయం .ప్రజలతో నిత్యం కలిసిపోతూ వారి కష్టాలను దగ్గరగా గమనించిన ఆయన పథకాల అమలు, శుభ్రత, రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్య, వైద్యం వంటి ప్రధాన రంగాలు మరింత బలోపేతం కావాలనే సంకల్పంతో ముందుకు వచ్చారు.సేవతో వచ్చిన నమ్మకం%ొ% అభ్యర్థిత్వానికి అసలు బలం గతంలో పదవి లేకున్నా గ్రామ పనుల్లో భాగస్వామి అయిన ఆయన చిన్న చిన్న సమస్యలనుంచి పెద్ద నిర్ణయాలవరకు గ్రామవాసులకు అండగా నిలిచారు విద్యార్థుల కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు ఎమర్జెన్సీ సమయంలో సేవా కార్యక్రమాల్లో ముందుండారు ఈ పోరాటం, ఈ సేవ%ొ% ఇవే శంకర్ రెడ్డి కి ఇప్పుడు గ్రామం నుంచి వస్తున్న అసలైన మద్దతు .“ఊరికి ఉపయోగపడే ప్రతి అడుగు వేస్తా” అని శంకర్ రెడ్డి హామీ “సర్పంచ్ బాధ్యత దక్కితే గ్రామం ముందుకు వెళ్లే విధంగా పనులు చేయడం నా మొదటి కర్తవ్యం. అవసరమైన చోట కఠిన నిర్ణయాలు తీసుకుంటా. ఊరు ఎదగాలంటే మాటలు కాదుపని ముఖ్యం” అంటూ ఆయన స్పష్టంగా చెబుతున్నారు. టూత్‌పేస్ట్ గుర్తు అభివృద్ధి దిశగా కొత్త ఆరంభం టూత్‌పేస్ట్ గుర్తు శుభ్రత, సరికొత్త ఆలోచనలు, ఆరోగ్యకరమైన గ్రామాన్ని సూచిస్తుందని ఆయన చెబుతున్నారు.ఊరి అభివృద్ధి కోసం మార్పు కావాలనుకునే ప్రతి ఓటు ఈ గుర్తు పట్ల ఆశలు పెట్టుకుంది.

# మీ ఓటుతో అంతర్గా అభివృద్ధి చేసే అవకాశం కల్పించండి..!!!

### టిటిఎస్ అంతర్గా సర్పంచ్ అభ్యర్థి ఆలకుంట సంజీవ్







**గోదావరిఖని డిసెంబర్ 07 (పీపుల్స్ న్యూస్):** టిటిఎస్ అంతర్గా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఆలకుంట సంజీవ్ బ్యాట్ గుర్తుతో బరిలోకి దిగుతున్నారు.గతం లో తాను చేసిన సేవ కార్యక్రమలు, గ్రామ అభివృద్ధికి చేసిన సేవలు, తీసుకున్న నిర్ణయాలు, ఆయనను ప్రజలకు దగ్గర చేశాయి. నన్ను గెలిపిస్తే పంచాయతీ నిధులను పారదర్శకంగా వినియోగిస్తా..సంజీవ్ చేపట్టిన పలు స్వచంద సేవ, కార్యక్రమాలు గ్రామ ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే పంచాయతీ నిధులను పారదర్శకంగా వినియోగించడం, అన్ని కులాల ప్రజలను సమానంగా చూసుకోవడం, సమస్యలు వచ్చినప్పుడల్లా ముందుండి పరిష్కరిస్తనని ఆయన తెలిపారు.నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్త అని అన్నారు.గ్రామంలో ఏటా ఎదురయ్యే తాగునీటి ఇబ్బందులకు సంజీవ్ శాశ్వత పరిష్కారం చూపిస్తనని,బోర్లు, డిస్ట్రిబ్యూషన్ లైన్లు, సమగ్ర నీటి పథకం చేపట్టి ఇంటింటికీ నీరు చేరేలా చేస్తానని తెలిపారు.రోడ్లు,స్ట్రీట్ లైట్లు,మౌలిక వసతులు గ్రామ ప్రధాన రహదారుల అభివృద్ధి, కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల అమరిక వంటి పనులు స్పష్టంగా కనిపించే మార్పులను తెస్తామని అన్నారు. టిటిఎస్ అంతర్గా%శీ% లో ఇప్పటి వరకు కొన్ని ఇండ్లకు అసలు ఇంటి నెంబర్ లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు

# అభివృద్ధితో బ్రాహ్మణపల్లి రూపురేఖలు మారుస్తా...!!!

### సర్పంచ్ అభ్యర్థి గూడ సాయి ప్రియాంక కిషన్ రెడ్డి
### బ్రాహ్మణపల్లి గ్రామం అభివృద్ధి మాటల్లో కాదు చేతల్లో చూపిస్తా.





**గోదావరిఖని డిసెంబర్ 07 (పీపుల్స్ న్యూస్):** బ్యాటు గుర్తుతో బ్రాహ్మణపల్లి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వస్తున్న గూడ సాయి ప్రియాంక కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఇంటి వద్ద వినిపించే సమస్యలునీటి కొరత, రహదారుల సమస్య, యువతలో నిరుద్యోగం, మహిళల చేతివృత్తులకు అవకాశాల లేమిఇవన్నీ తెలుసుకుని పరిష్కారం కోసం ముందుకు వచ్చిన పేరు గూడ సాయి ప్రియాంక కిషన్ రెడ్డి.గ్రామంలో చిన్న సమస్య అయినా పెద్ద సమస్య అయినా, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు ఆమెకు బాగా తెలిసినవే. వాటి మీద దృష్టిపెట్టి, వాటికి శాశ్వతమైన పరిష్కారాలు తీసుకురావాలన్న తపనతో సర్పంచ్ అభ్యర్థిగా ముందుకు అడుగు వేసింది.“పదవి కోసం కాదు పల్లె పురోగతి కోసం!”అనే ధృడనిశ్చయంతో ఆమె బాట్ గుర్తుతో ప్రజల ముందు కొచ్చింది. బ్రాహ్మణపల్లి అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లాలని ఆశించే ప్రతీ కుటుంబం వెంటే ఉండే నాయకత్వం ఇదే సాయి ప్రియాంక కిషన్ రెడ్డి.ఈసారి మీ ఓటు కేవలం ఓటు కాదు గ్రామ అభివృద్ధికి మీ మద్దతు,మీ ఇంటి భవిష్యత్తుకి మీ నిర్ణయం.బాట్ గుర్తు బ్రాహ్మణపల్లి అభివృద్ధికి కొత్త బాట!

# అంబర్‌పేట్‌లో పిటిఓ నూతన భవనానికి శంకుస్థాపన






**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో డిసెంబర్ 07, (పీపుల్స్ న్యూస్) :** హైదరాబాద్‌లోని పోలీస్ రవాణా సంస్థ (పి టి ఓ) ప్రాంగణంలో అత్యాధునిక రిటైల్ పెట్రోల్ బంకును, సీపీఎల్ అంబర్‌పేట్ గ్రౌండ్స్‌లో నూతన పి టి ఓ భవన నిర్మాణానికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. పోలీస్ రవాణా సంస్థ సామర్థ్యాన్ని పెంచేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.‘టీజీ పోలీస్ సంక్షేమ ఫ్యూయల్ ఔట్‌లెట్’ జాతీయ రహదారి–44 ఆనుకుని 2025 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ నూతన విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ రవాణా సంస్థ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా. ఎం. రమేష్, మార్గదర్శకత్వంలో ఈ ప్రాజెక్టును ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) భాగస్వామ్యంతో అభివృద్ధి చేశారు. ప్రభుత్వ భూమిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పోలీస్ సంక్షేమ వనరులను పెంచడానికి, ప్రయాణికులకు అదనపు సౌలభ్యాన్ని అందించడానికి ఈ కేంద్రాన్ని రూపొందించారు. కేవలం 30 రోజుల్లో అన్ని చట్టబద్ధమైన అనుమతులు పొందడం, నాలుగు నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేయడం ప్రాజెక్టు సమర్థత, పటిష్టమైన ప్రణాళికకు నిదర్శనం. కొత్తగా ప్రారంభించిన ‘టీజీ పోలీస్ సంక్షేమ సొసైటీ %–% పీటీఓ ఫ్యూయల్ ఔట్‌లెట్’ గణనీయమైన ఆదాయాన్ని ఆర్జించి, సంక్షేమ ఆధారిత సంస్థాగత వృద్ధికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. దీంతో పాటు 59 కోట్లతో అంబర్‌పేట్‌లో నూతన పిటిఓ నిర్వహణ మరియు మరమ్మత్తు విభాగ భవనానికి డిజిపి శంకుస్థాపన చేశారు.తెలంగాణ ప్రభుత్వం రూ. 59 కోట్లు మంజూరు చేసిన అత్యాధునిక పోలీస్ రవాణా సంస్థ భవన సముదాయం నిర్మాణాన్ని లాంఛనంగా ప్రారంభించారు. 21 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకుంటున్న ఈ అధునాతన భవనంలో వర్క్‌షాప్‌లు, డయాగ్నస్టిక్ సిస్టమ్స్, మెయింటెనెన్స్ బ్లాక్‌లు, ఆపరేషన్ జోన్‌లు ప్రత్యేక శిక్షణా మౌలిక సదుపాయాలు ఉంటాయి. ఈ విస్తరించిన సౌకర్యం ఇప్పటికే ఉన్న సామర్థ్యాన్ని దాదాపు నాలుగు రెట్లు పెంచుతుంది. ఇన్–హౌస్ నిర్వహణ సామర్థ్యాలను మెరుగుపరచడం ద్వారా, అధీకృత వర్క్‌షాప్‌లపై ఆధారపడటాన్ని తగ్గించి, ప్రభుత్వ ఖజానాకు గణనీయమైన పొదుపును చేకూరుస్తుంది. ఇది రోజువారీ కార్యకలాపాలు, అత్యవసర పనుల కోసం పోలీస్ వాహనాలను మరింత వేగంగా, సమర్థవంతంగా సిద్ధం చేయడానికి వీలు కల్పిస్తుంది.ఈ రెండు కార్యక్రమాలలో పోలీస్ రవాణా సంస్థ ఐజీపీ , టీజీపీఐసీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎం. రమేష్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి సి సజ్జనార్ , ఎస్పి పిటిఓ రాజేష్ , ఐఓసీఎల్, ఈడి, పీయూష్ మిట్టల్, సీజీఎం లు బద్రీనాథ్, ముత్తు కుమరన్, సుదీప్తో మిత్ర, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫార్మా, ఐటీకి ఏపీ హబ్‌గా మారబోతోంది: మాధవ్



**విజయవాడ, డిసెంబరు7 :** ఫార్మా, ఐటీకి.. హబ్‌గా ఏపీ మారబోతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ శతజయంతి కార్యక్రమాల కోఆర్డినేషన్‌కు ఒక వార్ రూమ్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. (ఆదివారం) విజయవాడలో మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పీవీఎన్ మాధవ్.వాజ్‌పేయీ శతజయంతి కార్యక్రమాలకు మొదటి రోజున మధ్యప్రదేశ్ సీఎం మోహన్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్‌లను ఆహ్వానించామని తెలిపారు. వాజ్‌పేయీ స్మృతివనం నిర్మిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి పాలనకు వాజ్‌పేయీ ఒక నిదర్శనంగా ఉంటారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధికి వాజ్‌పేయీ ఆద్యుడని వ్యాఖ్యానించారు. వాజ్‌పేయీ శతజయంతి సందర్భగా ఆయన విగ్రహాలను ఏపీ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.ఏపీ పురోగతి చెందడానికి, దేశంలోనే ప్రథమ స్థానానికి రావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని వివరించారు. రాయలసీమను ఒక పవర్ హౌస్‌గా అభివృద్ధి చేయనున్నారని చెప్పుకొచ్చారు. టెలికాం అత్యంత చౌకగా ఉండటానికి కారణం వాజ్‌పేయీ అని తెలిపారు. ఈ నెల 11వ తేదీన ధర్మవరంలో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

# హిందూ మతంపై కుట్రలు సహించేది లేదు



**విశాఖపట్నం, డిసెంబర్ 07:** హిందూ మతంపై కుట్రలు సహించేది లేదని మాజీ ఎంపీ విజయ సాయి రెడ్డి స్పష్టం చేశారు. డబ్బు ఆశ చూపి.. మతం మార్చాలని ప్రయత్నిస్తే మాత్రం అటువంటి వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పి.. గుణపాఠం నేర్పిద్దామని ఆయన పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా జరిగిన మత మార్పిడులపై కమిటీ వేసి విచారణ జరపాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. దేశం కోసం ధర్మం కోసం హిందువుల్లో ఉన్న అన్ని సామాజిక వర్గాలు ఒక్కటవ్వాలని విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. అదే భారతదేశానికి రక్ష ..శ్రీరామ రక్ష అని తెలిపారు. ఈ మేరకు ఆదివారం విజయసాయిరెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా హిందూ మతంపై ఈ వ్యాఖ్యలు చేశారు.2019 ఎన్నికలకు ముందు అంటే.. వైసీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఆ పార్టీలో విజయ సాయి రెడ్డి కీలక నేతగా వ్యవహరించారు. అందుకే ఆయన సేవలను ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ గుర్తించి.. వరుసగా రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా విజయసాయిరెడ్డికి అవకాశం కల్పించారు. ఇక 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తర్వాత.. విజయసాయిరెడ్డి ప్రభవం దాదాపుగా తగ్గిపోయింది. ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జ్‌గా ఆయన పరిమితమై పోయారు. ఆ తర్వాత ఆ బాధ్యతల నుంచి తప్పించి.. పార్టీలో కొత్త బాధ్యతలు అప్పగించారు.ఇంతలో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయాన్ని మూటకట్టుకుంది. ఈ ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమై పోయింది. ఆ కొద్ది నెలలకే వైసీపీతోపాటు రాజ్యసభ సభ్యత్వానికి సైతం విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు. అప్పటి వరకు సోషల్ మీడియా వేదికగా నిత్యం స్పందించే విజయ సాయిరెడ్డి ఆ తర్వాత తెరమరుగైపోయారు. మీడియా ముందుకే కాదు.. సోషల్ మీడియాకు సైతం ఆయన దూరంగా ఉన్నారు. అలాంటి విజయసాయిరెడ్డి.. తాజాగా తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించడం.. అది కూడా హిందూ మతంపై కుట్రలు చేస్తే సహించేది లేదంటూ ఆయన వ్యాఖ్యా నించడం చర్చకు తెర తీసింది. ఏదో ఒక పార్టీలో చేరే ఉద్దేశ్యం తోనే విజయసాయిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది. దేశం కోసం ధర్మం కోసం.. అంటూ తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలతో జాతీయ పార్టీలో చేరే ఉద్దేశ్యంతోనే ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారనే ఒక చర్చ నడుస్తోంది.

# ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో ఈఓ చేతివాటం





**శ్రీ సత్యసాయి జిల్లా, డిసెంబర్ 07:** కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి గంగమ్మ దేవాలయంలో ఈఓ చేతివాటం బయటపడింది. ఆలయానికి రక్షణగా ఉండాల్సిన కార్యనిర్వాహక అధికారియే చోరీకి పాల్పడి.. అడ్డంగా దొరికిపోయాడు. అసలేం జరిగిందంటే.ఎర్రదొడ్డి గంగమ్మ గుడి ఈఓ మురళీకృష్ణ.. ఆలయంలోని అమ్మవారికి సంబంధించిన 5 కిలోల వెండి ఆభరణాలు, చీరలు సహా ఇతర విలువైన వస్తువులు చాకచక్యంగా తస్కరించి చేతివాటం ప్రదర్శించాడు. ఎవరూ లేరనుకుని దోచుకున్న సామాగ్రితో తప్పించుకునేందుకు సిద్ధమయ్యాడు. గమనించిన భక్తులు, స్థానికులు.. అడ్డంగా అతణ్ని పట్టుకున్నారు. అనంతరం.. పోలీసులకు సమాచారం అందించారు. పట్టుబడిన మురళీకృష్ణ సహా అతడి కుటుంబ సభ్యులను ఆటోలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అమ్మవారి ఆభరణాలను తస్కరించేందుకు ప్రయత్నించిన ఈఓపై భక్తులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సమస్యను పరిష్కరించకపోతే ఏపీలో గూడ్స్ రవాణా బంద్




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి అల్టీమేటం జారీ చేసింది. ఇటీవల కేంద్రం పెంచిన టెస్టింగ్, ఫిట్‌నెస్ ఫీజు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న అర్ధరాత్రి నుంచి రైల్వే షెడ్స్, షిప్‌యార్డుల్లో గూడ్స్ రవాణా నిలిపివేయాలని ఆ సంఘం నిర్ణయించింది. ఈ మేరకు విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ నాయకులు మాట్లాడారు. కేంద్రం పాత వాహనాపపై అదనపు టెస్టింగ్, ఫిట్‌నెస్ ఛార్జీల పెంపు సరికాదని అన్నారు. దీని వల్ల సరకు రవాణా యజమానులపై పెనుభారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేవారు. కేంద్రం పెంచిన ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించే అధికారం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తీసుకోకపోతే రాష్ట్రంలోని 10 వేల గూడ్స్ లారీలు ఆగిపోతాయని వివరించారు.

# ప్రజలకు శారీరక ధారుడ్యం, మానసిక ఉల్లాసం కోసం ఓపెన్ జిమ్ లు ఉపకరిస్తాయి











## పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, డిసెంబర్ 07, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రజలకు శారీరక ధారుద్యం, మానసిక ఉల్లాసం కోసం ఓపెన్ జిమ్ లు ఎంతగానో ఉపకరిస్తాయని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం, కృషి డిఫెన్స్ కాలనీ, సింఫనీ కాలనీలలో రూ. 66 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లను ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కాలనీలలోనూ ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఆయా కాలనీల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్-మల్కాజిగిరి మాల జంగం సంఘం అధ్యక్ష పీఠం గౌడీ అమర్ నాథ్ కైవసం




**కూకట్ పల్లి, ప్రతినిధి, కె.శ్రవణ్ కుమార్, డిసెంబర్ 07, (పీపుల్స్ న్యూస్ ) :** మేడ్చల్-మల్కాజిగిరి మాల జంగం మహేశ్వర సంఘం (2025-27) నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం బాలానగర్‌లోని రాజు కాలనీ జిహెచ్‌ఎంసి కమ్యూనిటీ హాల్‌లో ఉత్తేజభరిత వాతావరణంలో జరిగాయి. సార్వత్రిక ఎన్నికలను తలపించేలా పెద్ద సంఖ్యలో సంఘం సభ్యులు తరలిరావడంతో పోలింగ్ కేంద్రం సందడిగా మారింది. ఈ ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర మాలజంగం మహేశ్వర సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బాల సిద్దయ్య, అడ్వైసర్ పురం శివశంకర్, ప్రధాన కార్యదర్శి తాలూకా రాజశేఖర్ పర్యవేక్షణలో రాష్ట్ర అధ్యక్షుడు పర్స శ్యామ్ రావు ప్రధాని ఎన్నిక అధికారిగా వ్యవహరించారు.

హోరాహోరీ పోరు, 56 ఓట్ల తేడాతో విజయం: సంఘంలో మొత్తం 480 కుటుంబ ఓట్లు ఉండగా, 321 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవుల కోసం మొత్తం రెండు ప్యానెళ్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. ఈ పోరులో బాలానగర్ నివాసి గౌడీ అమర్ నాథ్ నేతృత్వంలోని ప్యానెల్ విజయం సాధించింది. అమర్ నాథ్ తన సమీప ప్రత్యర్థి అయిన బొబ్బిలి రమేష్ పై 56 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా మాదరి రవి శేఖర్ 164 ఓట్లతో గెలుపొందారు. అనంతరం ఎన్నికల అధికారి గౌడీ అమర్ నాథ్‌తో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంఘం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయించారు.

సభ్యుల సంక్షేమమే లక్ష్యం: గౌడీ అమర్ నాథ్ ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గౌడీ అమర్ నాథ్ మాట్లాడుతూ ఎన్నికలలో పాల్గొని తనను బలపరిచిన ప్రతి ఒక్క సభ్యునికి ధన్యవాదాలు తెలిపారు. సంఘం సభ్యుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ్యుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.అలాగే, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. మాలజంగం మహేశ్వర సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు అందరి సహకారం అవసరమని అమర్ నాథ్ ఈ సందర్భంగా కోరారు.

# దోపిడీ ధర్మాన్ని పాటిస్తున్న కూటమి నాయకులు : వైసీపీ మాజీ మంత్రి కాకాణి




**అమరావతి :** ఏపీలో టీడీపీ కూటమి పాలకులు దేవుడి భూములను కబ్జాచేశారని వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి(అన్నారు. నెల్లూరులో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి సోమిరెడ్డి అక్రమాలపై పోరాటాలు చేసినందుకే తనపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుందని మండిపడ్డారు. ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేసి అరాచక పాలనకు తెర దించుతున్నారని మండిపడ్డారు . వైఎస్ జగన్ నేతృత్వంలో ఏర్పడ్డ వైసీపీ ప్రభుత్వం దేవుడి భూములను కాపాడిందని వెల్లడించారు. దమ్ము, ధైర్యం ఉంటే సోమిరెడ్డి నార్కో అనాలిసిస్ టెస్ట్‌కు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. 1980లో అనే దాత కాకుటూరు శివాలయానికి భూములివ్వగా సోమిరెడ్డి కబ్జా చేశారని ఆరోపించారు. కోటి రూపాయలు తీసుకుని దేవుడి భూమిని అక్రమార్కులకు కట్టబెట్టారని విమర్శించారు.

# కడప మేయర్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ జారీ




**కడప :** కడప నగర పాలక సంస్థ మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 11వ తేదీన ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్లు, ఎక్స్‌అఫీషియో సభ్యులు ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత సురేశ్ బాబును మేయర్ పదవి నుంచి తొలగిస్తూ ఇటీవల ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. డిప్యూటీ మేయర్‌గా ఉన్న ముంతాజ్ బేగంను తాత్కాలిక మేయర్‌గా నియమించింది. అయితే ఐదు నెలల్లో పాలకవర్గం పదవీకాలం గడువు ముగుస్తుంది. ఈ నేపథ్యంలో నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి తీర్మానాలు తప్పనిసరి కావడంతో మేయర్ ఎన్నిక అనివార్యమైంది. ఈ మేరకు మేయర్ పదవి కోసం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేశారు.ఇదిలా ఉంటే ఎన్నికల కమిషన్ ఇచ్చిన నోటిఫికేషన్‌పై సురేశ్‌బాబు ఏపీ హైకోర్టులో శుక్రవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆయన వేసిన పిటిషన్‌పై ఈ నెల 9వ తేదీన విచారణ జరగనుంది.

# గోవా నైట్ క్లబ్ ప్రమాదం



**గోవా :** ప్రముఖ పర్యాటక ప్రదేశం గోవాలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. శనివారం అర్ధరాత్రి బిర్చ్ నైట్ క్లబ్‌లో సిలిండర్ పేలింది. ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. ఈ ప్రమాదంలో మొత్తం 25 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ 25 మందిలో కొంతమంది మంటల్లో కాలిపోయి చనిపోగా.. మరికొంతమంది పొగ కారణంగా ఊపిరి ఆడక చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లారు. క్లబ్‌లో భద్రతా నిబంధనలు పాటించకపోవడంతోనే ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు. బిర్చ్ నైట్ క్లబ్‌లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదానికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో ఏముందంటే.. నైట్ క్లబ్‌లో ఓ లేడీ డ్యాన్సర్ డ్యాన్స్ చేస్తూ ఉంది. ఆమె వెనకాల కొంతమంది డ్రమ్స్ వాయిస్తూ పాటలు పాడుతూ ఉన్నారు. జనం ఆ ఆట, పాటకు మైమరచిపోయి కేకలు వేస్తూ ఉన్నారు. ఇంతలో వారి వెనకాల పైకప్పు నుంచి మంటలు మొదలయ్యాయి. సెకన్లలో ఆ ప్రాంతం మొత్తం పొగతో నిండిపోయింది. దీంతో భయపడిపోయిన డ్యాన్సర్, ఇతర వ్యక్తులు అక్కడినుంచి పరుగులు పెట్టారు. నిప్పు కణికలు పైకప్పు నుంచి కిందకు రాలుతూ ఉన్నాయి. బాధిత కుటుంబాలకు 2 లక్షలు. భారత ప్రధాని నరేంద్ర మోదీ గోవా నైట్ క్లబ్ అగ్ని ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 50వేల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ప్రధాని ఓ ప్రకటన విడుదల చేశారు.

## మైనర్‌పై అత్యాచారం కేసు న్యూజిలాండ్‌లో భారతీయుడికి ఏడేళ్ల జైలు



**న్యూజిలాండ్ :** భారత సంతతి ) కి చెందిన సత్వీందర్ సింగ్ అనే క్యాబ్ డ్రైవర్ ) కి ఏడేళ్లు జైలు శిక్ష పడింది. ఇతడు 2023లో ఓ మైనర్‌పై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు రుజువు కావడంతో అధికారులు జైలుశిక్ష విధించారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సత్వీందర్ సింగ్ అనే క్యాబ్ డ్రైవర్ గత 11 ఏళ్లుగా న్యూజిలాండ్‌లో ఉంటూ క్యాబ్ నడుపుతున్నాడు. 2023లో ఒక రోజు రాత్రి మైనర్ ప్రయాణికురాలు క్యాబ్‌ను బుక్ చేసుకుంది. ఈ క్రమంలో సత్వీందర్ సింగ్ జీపీఎస్‌ను ఆఫ్ చేసి.. కారును మార్గం మళ్లించాడు. అక్కడ మైనర్‌పై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత బాధితురాలిని ఆమె స్నేహితుల ఇంటి దగ్గర వదిలేశాడు. సీసీ కెమరాల ఆధారంగా సత్వీందర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుపై తాజాగా అక్కడి న్యాయస్థానం విచారణ జరిపి.. ఏడేళ్లకుపైగా జైలుశిక్ష విధించింది.

## మోదీజీ నాకు న్యాయం చేయండి ప్లీజ్ పాక్ మహిళ ఆవేదన



**పాక్:** మోదీజీ.. ప్లీజ్ నాకు న్యాయం చేయరూ..' అని పాకిస్థాన్‌కు చెందిన ఓ మహిళ భారత ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. భర్త తనను కరాచీలో వదిలేసి.. భారత్‌లో రహస్యంగా మరో పెళ్లికి సిద్ధమయ్యాడని ఆరోపిస్తూ.. ఈ తరుణంలో మీరే నాకు న్యాయం చేయాలని మోదీని అభ్యర్థించారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. పాక్‌కు చెందిన నిఖితా నాగ్‌దేవ్ అనే మహిళ.. అదే దేశానికి చెందిన విక్రమ్ నాగ్‌దేవ్ అనే వ్యక్తిని 2020 జనవరి 26న హిందూ సంప్రదాయ పద్ధతిలో వివాహమాడారు. పెళ్లైన కొద్దిరోజులకే 2020 ఫిబ్రవరి 26న ఆమెను ఇండియాకు తీసుకొచ్చారు విక్రమ్. కొన్ని నెలల తర్వాత.. వీసా సమస్య సాకుతో 2020 జులై 9న ఆమెను బలవంతంగా అటారీ సరిహద్దు వద్ద వదిలేసి ఒంటరిగా పాక్‌కు పంపించారు. మళ్లీ తనను ఇండియాకు తీసుకువచ్చే ప్రయత్నం చేయలేదని నిఖిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియాకు వస్తానని ఎంత బతిమిలాడినా నిరాకరించాడని.. తనకు జరిగిన అన్యా యాన్ని వివరిస్తూ ఓ వీడియో పోస్ట్ చేశారామె. ఈ విషయంలో తనకు న్యాయం జరగకపోతే న్యాయవ్యవస్థపై మహిళలకున్న నమ్మకం సన్నగిల్లుతుందని.. తనకు అండగా నిలవాలని అభ్యర్థిం చారు నిఖిత.'నేను నిఖితా నాగ్‌దేవ్. విక్రమ్ నాగ్‌దేవ్ భార్యను. కరాచీ నుంచి మాట్లాడుతున్నాను. నా భర్త నన్ను మోసం చేసి.. భారత్‌కు వెళ్లి అక్కడే నివాసముంటున్నాడు. ప్రస్తుతం.. మధ్యప్రదేశ్ లోని ఇందోర్ ప్రాంతంలో ఉంటూ.. ఇంకొకరిని పెళ్లి చేసుకునేందుకు సిద్ధమయ్యాడు. నా భర్తపై చర్యలు తీసుకుని అతడిని వెంటనే పాకిస్థాన్‌కు పంపండి' అని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు నిఖిత. తనకు జరిగిన అన్యాయాన్ని గురించి వివరిస్తూ.. 2025 జనవరి 27న లిఖిత పూర్వకంగా ఫిర్యాదుచేసినట్టు చెప్పుకొచ్చారు.

## బాలికపై ఇద్దరు యువకులు అత్యాచారం

**లక్నో:** ఇద్దరు వ్యక్తులు బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. దానిని రికార్డ్ చేశారు. బాధిత కుటుంబం నుంచి రూ.5 లక్షలు డిమాండ్ చేశారు. డబ్బు ఇవ్వకపోతే ఆ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గరోథా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతానికి చెందిన 13 ఏళ్ల బాలికపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనిని రికార్డ్ చేశారు. బాధిత బాలిక కుటుంబాన్ని రూ.5 లక్షలు డిమాండ్ చేశారు. ఆ డబ్బు ఇవ్వకపోతే ఆ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని వారు బెదిరించారు.కాగా, బాలిక కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో డిసెంబర్ 3న కేసు నమోదు చేశారు. నిందితులైన యువకులు గరోథా ప్రాంతంలో ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. శనివారం నిందితుల ఇంటిని చుట్టుముట్టారు. వారు కాల్పులు జరుపడంతో పోలీసులు ప్రతిగా కాల్పులు జరిపారు.

# సిద్ధూ మళ్లీ రాజకీయాల్లోకి అయితే ఒక కండిషన్

**న్యూఢిల్లీ:** నవజ్యోత్ సింగ్ సిద్ధూ తిరిగి యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వచ్చే అవకాశాలున్నాయని ఆయన భార్య, కాంగ్రెస్ నేత నవజ్యోత్ కౌర్ సిద్ధూ సంకేతాలు ఇచ్చారు. పంజాబ్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా సిద్ధూ పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తే తన భర్త తిరిగి క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారని తెలిపారు. సిద్ధూ ప్రస్తుతం జీవనోపాధికి అవసరమైనంత సంపాదించుకుంటున్నారని, అవకాశం ఇస్తే రాష్ట్రానికి సేవలందించేందుకు రాజకీయాల్లోకి తిరిగి వస్తారని చెప్పారు.పంజాబ్ కాంగ్రెస్‌లో అంతర్గత పోరును నవజ్యోత్ కౌర్ ప్రస్తావిస్తూ, ఐదుగురు నేతలు ఇప్పటికే ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్నందున వారు సిద్ధూకు అవకాశం ఇవ్వకుండా అడ్డుకోవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ నేతలు సిద్ధూను ప్రమోట్ చేస్తారని తాను అనుకోవడం లేదన్నారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం అర్థం చేసుకుంటే అది వేరే విషయమని అన్నారు.సిద్ధూను డబ్బు ప్రభావితం చేయలేదని, పార్టీలకు ఇచ్చేందుకు తమ వద్ద డబ్బులు కూడా లేవని, ఇందుకు బదులుగా మంచి ఫలితాలు సాధించి పంజాబ్‌ను గోల్డెన్ స్టేట్‌గా మార్చగలమని కౌర్ ధీమా



వ్యక్తం చేశారు. 'ఎవరైనా రూ.500 కోట్ల సూట్‌కేసు ఇస్తే ముఖ్యమంత్రి కావచ్చు. కానీ మా విధానం అది కాదు' అని అన్నారు. యాక్టివ్ పాలిటిక్స్‌కు సిద్ధూ దూరంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ, ప్రియాంక గాంధీ వాద్రాతో సిద్ధూకు సన్నిహిత సంబంధాలున్నాయని, కొద్ది నెలలుగా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని, 2024 ఎన్నికల్లోనూ ప్రచారం చేయలేదని చెప్పారు. కాగా, రాజకీయాలకు దూరంగా ఉంటున్నప్పటికీ సిద్ధూ తిరిగి ఐపీఎల్ క్రికెట్ కామెంటరేటర్‌గా వ్యవహరిస్తూ, 'నవజ్యోత్ సిద్ధూ అఫీషియల్' అనే యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించారు. అందు లో తన జీవిత అనుభవాలను, క్రికెట్ ఇన్సైట్స్, మోటివేషనల్ టాక్స్, లైఫ్‌స్టైల్ కంటెంట్‌ను అందిస్తున్నారు. ప్రజాసంక్షేమం కోసమే రాజకీయాలని, అది వ్యాపారం కాదని, తన రాజకీయ భవిష్యత్తును కాలానికే వదిలిపెట్టానని సిద్ధూ చెబుతున్నారు. పంజాబ్ అసెంబ్లీ తదుపరి ఎన్నికలు 2027లో జరుగనున్నాయి. కాగా, నవజ్యోత్ కౌర్ తాజా ప్రకటనతో సిద్ధూ తిరిగి రాజకీయయాల్లో వచ్చే అవకాశాలు బలంగా ఉన్నాయనే ఊహాగానాలకు తావిస్తోంది.

# విమాన సర్వీసుల రద్దుపై ఇండిగో కీలక ప్రకటన

**దిల్లీ:** గత వారం రోజుల వ్యవధిలో ప్రతిరోజు ఇండిగో వందలాది విమాన సర్వీసులను రద్దు చేసింది. దీనిపై సమీక్షించేందుకు అత్యున్నత స్థాయి సంక్షోభ నిర్వహణ బృందాన్ని (సీఎంజీ) ఇండిగో కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఏర్పాటు చేసింది. తమ విమాన సర్వీసుల రద్దు వ్యవహారం మొదలైన మొదటిరోజే కంపెనీ బోర్డు అత్యవసర సమావేశాన్ని నిర్వహించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని ఇండిగో అధికార ప్రతినిధి ఆదివారం వెల్లడించారు. విమాన సర్వీసుల రద్దుకు దారితీసిన కారణాలు, ఇంకెంత కాలం ఈ సంక్షోభం కొనసాగొచ్చనే పూర్తి వివరాలను 'అత్యవసర సమావేశం' కంటే ముందే కంపెనీ బోర్డుకు ఇండిగో యాజమాన్యం తెలియజేసిందన్నారు.ఇండిగో సీఎంజీలో సభ్యులు వీరే కొత్తగా ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి సంక్షోభ నిర్వహణ బృందం (సీఎంజీ)లో ఇండిగో ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా, కంపెనీ బోర్డ్ డైరెక్టర్లు గ్రెగ్ సారెట్స్కీ, మైక్ విటేకర్, అమితాబ్ కాంత్, సీఈఓ పీటర్ ఎల్బర్స్ ఉన్నారని ఇండిగో అధికార ప్రతినిధి తెలిపారు. విమాన సర్వీసుల రద్దు అంశంపై సమీక్షించి, పరిస్థితిని పర్యవేక్షించేందుకు సీఎంజీ ప్రతిరోజూ సమావేశమవుతోందన్నారు. ఇండిగో విమాన సర్వీసులను తిరిగి సాధారణ స్థితికి తెచ్చేందుకు అన్ని రకాల చర్యలను చేపడుతున్నారని చెప్పారు. ఈక్రమంలో సీఎంజీలోని సభ్యులు చాలామందితో ఫోన్‌లో మాట్లాడుతున్నారని, సీఎంజీలో సభ్యులుగా లేని డైరెక్టర్లతోనూ సంప్రదింపులు జరుపుతున్నారని ఇండిగో అధికార ప్రతినిధి పేర్కొన్నారు. కస్టమర్లకు కలుగుతున్న అసౌకర్యాన్ని వీలైనంత త్వరగా దూరం చేసేందుకు, విమాన సర్వీసుల రద్దును ఆపేందుకే ఈ ప్రయత్నాలన్నీ జరుగుతున్నాయని తెలిపారు. ఇండిగో



విమాన టికెట్లు రద్దయిన కస్టమర్లకు సకాలంలో రీఫండ్స్ అందించడంతో పాటు టికెట్లను క్యాన్సల్ చేసుకున్న వారికి రాయితీలను ఇస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి ప్రయాణాన్ని రీషెడ్యూల్ చేసుకునే అవకాశాన్ని కూడా తమ కస్టమర్లకు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.డీజీసీఏ నోటీసులు – ఇండిగో వివరణ వరుసగా ఆరో రోజు (ఆదివారం) ఇండిగో ప్రతిరోజు దాదాపు 2,300 విమాన సర్వీసులు నడుపుతుం టుంది. అయితే శుక్రవారం రోజు 1600, శనివారం రోజు 800 విమాన సర్వీసులను క్యాన్సల్ చేసింది. దీనిపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలంటూ శనివారం రోజు ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్, అకౌంటబుల్ మేనేజర్ పోర్క్వెరస్‌లకు పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) నోటీసులు పంపారు. విమాన సర్వీసుల ప్లానింగ్, పర్యవేక్షణ, వనరుల నిర్వహణలో లోపాల వల్లే ఇలా జరుగుతోందని డీజీసీఏ అభిప్రాయపడింది. తాము నిర్దేశించిన ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డీటీఎల్)ను పాటించే దిశగా ఇండిగో తగినన్ని ఏర్పాట్లు చేసుకోనందు వల్లే ఇలా జరుగుతోందని పేర్కొంది. ఈనేపథ్యంలోశనివార ం రోజు ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్, డీజీసీఏ చీఫ్ ఫైజ్ అహ్మద్ కిద్వాయ్‌లతో పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు సమీక్షించారు. తాము నిర్దేశించిన గడువులోగా ఎఫ్‌డీటీఎల్ ప్రమా ణాలను పాటించేందుకు సిద్ధంగా ఇండిగో ఉండాలని కె.రామ్మోహన్ నాయుడు నిర్దేశించారు. అనంతరం ఈ అంశంపై ఇండిగో ఓ ప్రకటన విడుదల చేసింది.

నెట్‌వర్క్, సిస్టమ్, రోస్టర్ల రీబూట్ ప్రక్రియ కారణంగానే విమాన సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చిందని తెలిపింది. శనివారం రోజు తాము అత్యధికంగా 1,500 విమాన సర్వీసులను నడిపామని గుర్తుచేసింది. విమానాల రద్దుతో ప్రయాణికుల అవస్థలుఅకస్మా త్తుగా ఇండిగో విమాన సర్వీసులు రద్దు అవుతుండటంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వారు తమ గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేక అవస్థలు పడుతున్నారు. కొందరైతే వ్యయప్రయాసలకోర్చి రైళ్లు, ప్రైవేటు వాహనాల్లో సుదూర గమ్యస్థానాలకు బయలుదేరుతున్నారు. ఒక విమాన సర్వీసును అకస్మాత్తుగా రద్దు చేసినప్పుడు, మరొక విమాన సర్వీసును బుక్ చేసుకునే అవకాశాన్ని తమకు వెంటనే కల్పిం చాలని ప్రయాణ కులు కోరుతున్నారు. విమాన సర్వీసును రద్దు చేసి చేతులు దులుపుకుంటే ఎలా అని వారు ప్రశ్నిస్తున్నారు.

# మమత ఓటమే లక్ష్యంగా కొత్త పార్టీ టీఎంసీ రెబల్ ఎమ్మెల్యే హెచ్చరిక

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో బాబ్రీ మసీదు తరహాలో మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన టీఎంసీ సస్పెండెడ్ ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వచ్చేఏడాది ఎన్నికల్లో నాలుగోసారి ముఖ్యమంత్రిగా అధికారంలోకి రాకుండా చేస్తామని హెచ్చరించారు. తృణమూల్ ముస్లిం ఓటు బ్యాంకు ముగిసిపోతుందని అన్నారు. 'పిక్చర్ అభి బాకీ హై' అంటూ కామెంట్స్ చేశారుడిసెంబర్ 22న కొత్త పార్టీబెల్దాంగలో ప్రతిపాదిత బాబ్రీ మసీదుకు కబీర్ శనివారంనాడు శంకుస్థాపన చేశారు. ఆయన నుంచి బాబ్రీ మసీదు ప్రకటన వెలువడగానే పార్టీ నుంచి కబీర్‌ను సస్పెండ్ చేస్తున్నట్టు టీఎంసీ ప్రకటించింది. కాగా, డిసెంబర్ 22న కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్టు కబీర్ తాజాగా ప్రకటించారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



ఏఐఎంఐఎం పార్టీతో పొత్తుకు ప్రయత్నిస్తామని చెప్పారువచ్చే ఏడాది జరుగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 294 స్థానాలకు గాను 135 చోట్ల తమ అభ్యర్థులను నిలబెడతామని కబీర్ తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో తమ పార్టీ 'గేమ్ ఛేంజర్' కానుందని చెప్పారు. ముస్లింల కోసం తమ పార్టీ పనిచేస్తుందని, ఐఏఎంఐఎంతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామని, ఆ పార్టీతో టచ్‌లో ఉన్నామని తెలిపారు. ఐబాబ్రీ మసీదు తరహాలో మసీదు నిర్మాణంపై మాట్లాడుతూ, దేశంలోని పలు పారిశ్రామిక సంస్థలు తనకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇండియాలోని ముస్లింల వద్ద చాలా నిధులున్నాయని, బాబ్రీ నిర్మాణానికి వారు సాయం అందించనున్నారని చెప్పారు. మసీదు నిర్మాణం మత ఉద్రిక్తతలను పెంచే ప్రయత్నంగా బీజేపీ విమర్శిస్తుండగా, తాము సెక్యులర్ సిద్ధాంతాలను విశ్వసిస్తామని కబీర్ తెలిపారు. శనివారంనాడు నిర్వహించిన కబీర్ ఫౌండేషన్ 'బాబ్రీ మసీదు' ఈవెంట్‌కు 8 లక్షల మంది హాజరైనట్టు ఆయన చెప్పారు. ఇటుకలు, నగదు రూపంలో విరాళాలు వెల్లువెత్తున్నట్టు వెల్లడించారు.కాగా, పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ టీఎంసీకి ముస్లింలు ప్రధాన ఓటు బ్యాంకుగా ఉన్నారు.

# హైదరాబాద్ లో బాబ్రీ మెమోరియల్ ప్రకటించిన తెహ్రీక్ ముస్లిం షబ్బన్

**న్యూఢిల్లీ:** పశ్చిమబెంగాల్‌లో బాబ్రీ మసీదు తరహాలో కట్టడం నిర్మిస్తామని తృణమూల్ కాంగ్రెస్ సస్పెండెడ్ ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ ఇటీవల ప్రకటించిన క్రమంలో అన్ని సౌకర్యాలతో గ్రేటర్ హైదరాబాద్‌లో బాబ్రీ స్మారకం నిర్మిస్తామని హైదరాబాద్‌కు చెందిన ముస్లిం సంస్థ ఒకటి ప్రకటించింది. బాబ్రీ మసీదు కూల్చివేత జరిగి 33 ఏళ్లయిన సందర్భంగా ఈనెల 6న జరిగిన బహిరంగ సమావేశంలో తెహ్రీక్ ముస్లిం షబ్బాన్ అధ్యక్షుడు ముస్తాఖ్ మాలిక్ తాజా ప్రకటన చేశారు. బాబ్రీ యానివర్సిరీతో పాటు రొటీన్ పబ్లిక్ మీటింగ్‌లో గ్రేటర్ హైదరాబాద్‌లో బాబ్రీ మసీదు మెమోరియల్ నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నట్టు ఆయన చెప్పారు. ఈ మెమోరియల్‌లో కొన్ని సంక్షేమ సంస్థలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఏ విధంగా దీన్ని నిర్మిస్తాం, ఎప్పుడు నిర్మిస్తాం అనే వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు.రాముడి పుట్టిన జన్మస్థలంలో మసీదు కట్టడంపై చిరకాలంగా వివాదం కొనసాగడంతో బాబ్రీ



మసీదును 1992లో కరసేవకులు కూల్చేశారు. రామమందిర నిర్మాణానికి 2019లో సుప్రీంకోర్టు మార్గం సుగమం చేయడంతో అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ దీనిని ప్రారంభించడంతో పాటు ఇటీవల ధ్వజారోహణ నిర్వహించారు.బాబర్ పేరుతో కట్టడాలను వ్యతిరేకిస్తాంకాగా, సస్పెండెడ్ టీఎంసీ ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ శనివారంనాడు ముర్షిదాబాద్‌లో బాబ్రీ మసీదు తరహాలో కట్టడం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేరోజు హైదరాబాద్‌లో బాబ్రీ మెమోరియల్ ప్రకటన వెలువడటం ఆసక్తికరం. బెంగాల్‌లో బాబ్రీ మసీదు శంకుస్థాపన వ్యవహారంపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం పోలరైజేషన్‌కు పాల్పడుతోందని, బాబర్ పేరుతో ఎలాంటి కట్టడాన్నయినా భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. అయితే బీజేపీ వాదనను హుమయూన్ కబీర్ తోసిపుచ్చారు. మసీదు నిర్మాణం తన హక్కు అని, తాము రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఏమీ చేయడం లేదని చెప్పారు. ఎవరైనా మందిరం, చర్చి నిర్మించుకోవచ్చని, తాను మసీదు నిర్మిస్తున్నానని చెప్పారు. రూ.300 కోట్ల అంచనా వ్యయంతో ఈ నిర్మాణం చేపడతామని, గెస్ట్ హౌస్, మీటింగ్ హాల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# మూడేళ్లుగా కరెంటు బిల్లు కట్టని తేజ్ ప్రతాప్ యాదవ్

**బీహార్:** అసెంబ్లీ ఎన్నికల లో ఓటమి, కుటుంబ కలహాల నేపథ్యంలో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ పేరు ప్రముఖంగా వినిపించింది. తాజాగా ఆయనకు సంబంధించిన మరో విషయం వెలుగులోకి వచ్చింది. తేజ్ ప్రతాప్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఇంటికి సంబంధించిన కరెంటు బిల్లు గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉంది. దాంతో ఆ మొత్తం రూ. 3.6 లక్షలు దాటిందని మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రస్తుతం తేజ్‌ప్రతాప్ ప్రభుత్వ నివాసంలో ఉంటున్నారు. అయితే పట్నాలో ఆయనకు చెందిన ఓ ప్రైవేటు ఇంటికి చివరిసారిగా 2022 జూలైలో కరెంటు బిల్లు చెల్లించారు.గత మూడేళ్లుగా దీనికి సంబంధించిన బకాయిలు పేరుకుపోయాయి. జరిమానాలతో కలిపి ఇప్పుడా మొత్తం



కరెంటు బిల్లు రూ. 3.61 లక్షలకు చేరింది. ఇక తేజ్‌ప్రతాప్ పేరు మీద మరో కరెంట్ కనెక్షన్ ఉన్నట్లు విద్యుత్తు శాఖ డేటా వెల్లడిస్తోంది. దీనికి సంబంధించిన బకాయిలు కూడా జరిమానాలతో కలిపి రూ. 3,24,974 చెల్లించాల్సి ఉందని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ వ్యవహారం రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపుతోంది. బకాయిలు పేరుకుపోకుండా ఉండేందుకు బీహార్ ప్రభుత్వం ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేసింది. అయినప్పటికీ తేజ్ ప్రతాప్ తన నివాసానికి పోస్ట్‌పెయిడ్ మీటర్‌నే కొనసాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం రూ. 25 వేల కంటే ఎక్కువ బిల్లు ఉంటే ఏ పోస్టుపెయిడ్ కనెక్షన్‌ను అయినా డీయాక్టివ్ చేయాలి. అయితే తేజ్‌ప్రతాప్ ఇంటి విద్యుత్ బిల్లు బకాయిలు రూ. 3 లక్షలు దాటినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడీ వ్యవహారం కాస్త చర్చనీయాంశంగా మారింది.

# “పరోపకారార్థమిదం శరీరం”

“వినయం లేని విద్య
సుగుణం లేని రూపం
సదుపయోగం కాని ధనం
పరోపకారం చేయని జీవితం
వ్యర్థమైనది. వృధా!”

చాలా గుడార్థం గల సందేశం అక్షర సత్యం కూడా! ఒకసారి మీరు కూడా విశ్లేషణాత్మకంగా పరిశీలించండి. ఎవరికైతే- తమ విద్యకు వినయం కూడా తోడైతే ఈ రెండింటినీ కలిగిన ఆ వ్యక్తుల పర్సనాలిటీలు బహు గొప్పవి. గుణం ముందు ధనం, మరియు రూపం వెలవెలపోతుంది. ఉన్న ధనాన్ని సదుపయోగం చేస్తూ పరోపకారం చేస్తేనే జీవితానికి అర్థం ఉంటుందని విశిదమవుతోంది. ఈ రోజుల్లో... ఈ పోకడ క్రమక్రమంగా కనుమరుగైపోతుంది. ప్రతిదానికీ డబ్బుతోనే ముడిపెడుతూ, డబ్బుంటే ఏదైనా చేయవచ్చులే అనే ధీమా, భ్రాంతి హెచ్చరిల్లుతోంది. అందుకే... కొందరు మనీ మేక్స్ మెనీ థింగ్స్ అంటారు. మరికొందరు మనీ మేక్స్ సోమెనీ థింగ్స్ అంటారు. ఇంకొందరైతే సర్వం “మనీ” అంటూ జీవిస్తుంటారు. ఏమో? కావచ్చునేమో? కానీ, మనీ క్రియేట్స్ సోమనీ ప్రాబ్లమ్స్ ఆల్సో అని కూడా గమనించాలి. నేటి రోజుల్లో ఆయా వార్తలను, సమాజంలో ఆయా సంఘటనలను పరిశీలిస్తే వాస్తవాలు వెల్లడవుతుంటాయి. చివరకు కేవలం డబ్బు కోసం ఏదైనా చేయటానికైనా సిద్ధపడటం చాలా చాలా విచారకరం. చివరకు రక్త సంబంధాలను సైతం పూర్తిగ విస్మరిస్తున్నారు. ఇది బహు బాధాకరం.

ఇక నేటి రోజుల్లో అన్నీ డబ్బు చుట్టే తిరుగుతున్నాయి. వాస్తవానికి డబ్బే వ్యవస్థల చుట్టూ తిరగాలి. గతంలోనే నా గురువు... డబ్బు వెనక మనం పడొద్దు. డబ్బే మన వెనక పడాలి, అదీనూ ధర్మబద్ధంగా అని వివరించారు. అవును ఇది నగ్న సత్యం. అలాంటి ధనమే నిలుస్తుంది. బ్రతకడానికి డబ్బు అవసరమే కానీ కేవలం డబ్బు కోసం మాత్రమే బ్రతకటమనేది కరెక్ట్ కాదు. మనం ఎట్లా ఈ భూమి పైకి వచ్చామో పోయేటప్పుడు కూడా అట్లే పోతాం అనే నగ్న సత్యాన్ని మరిచి, కనీస విలువలు పాటించని జీవితాలను గమనిస్తున్నా%శీ%. చాలా విచారం.

“ధన మెచ్చిన మదమెచ్చును
మదమెచ్చిన దుర్గుణములు మానక హెచ్చున్
ధన ముడిగిన మద ముడుగును
మద ముడిగిన దుర్గుణంబు మానును వేమా!



ఈ విషయాన్ని కవి వేమన గారు ఏనాడో చెప్పారు.దీని భావం:- సంపదలు, ధనం, డబ్బు పెరిగే కొలదీ గర్వం పెరుగుతుంది. గర్వం పెరిగే కొద్దీ దుర్గుణాలు క్రమంగా చోటు చేసుకుంటాయి. సంపద, ధనం తగ్గితే గర్వం తనంతటతానే తగ్గిపోతుంది. గర్వం తగ్గిననాడు దుర్గుణాలు కూడా క్రమంగా తగ్గుతాయి.

దీని అర్థం ఇక ధనవంతులందరికీ గర్వం పెరుగుతూ, దుర్గుణాలు ఉంటాయని కాదు. ధనమే దుర్గుణాలకు మూల కారణం అని గ్రహించాలి. ఈ విషయాన్ని ఆనాడే యోగి వేమన వివరించారు. ఉదాహరణకు, నీతి నిజాయితీలతో సంపాదించే వ్యక్తి, ఖచ్చితంగా నియమాలను పాటిస్తూ వ్యవహరిస్తుంటారు. దీనికి వ్యతిరేకంగా అవినీతితో విచ్చలవిడిగా సంపాదించే వ్యక్తి నియమాలను తుంగలో తొక్కుతూ పక్కాదార్లు పడుతుంటాడు. విషయాలను గమనిస్తే సులువుగా అర్థమవ ుతుంది. శరీరంలో ప్రతి అవయవానికి రక్తం ప్రసరిస్తేనే శరీరం ఫిట్నెస్తో ఉంటుంది. అదే రీతుల్లో సమాజంలోనూ ధనం ప్రవహించాలి కానీ ఏ ఒక్కరి వద్దో లేదా కొందరి వద్దో నిల్వ ఉండటం అనేది సమాజాభివృద్ధికి తోడ్పడదు. ధనాపేక్ష ఉండొచ్చు కాని మితిమీరిన అతి ధనాపేక్ష పాపములో పడవేస్తుంది. పాపాలను చేయిస్తుంది. ఏదైనా సరే! అతి చేస్తే గతి చెడుతుంది కదా! ఇది ఉన్న రూలే! ఇక మితిమీరిన ధనాపేక్ష బీదలనూ ఇబ్బందులకు గురిచేస్తుంది. కడు బీదవారిని బాధ పెట్టడం అనేది కరెక్ట్ కాదు. అది మానవీయతకు మచ్చగా ఉంటుంది. సాధ్యమైతే చేతనయినంత సహాయం చేస్తూ వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. దీనినే పరోపకారం అంటారు.

దీనికి ఉదాహరణగా ఒక చిన్న కథ.

ఒక బృందావనంలో ముగ్గురు రాజకుమారులు వారి వారి స్తోమతను, గొప్ప స్థితులను పోల్చుకుంటూ ఉంటారు. ఆ సమయంలో ఒక కడుబీద వ్యక్తి వచ్చి చాల బీదరికంతో ఉన్నాను ఏదైనా సహాయం చేయమంటూ అభ్యర్థిస్తాడు. ఆ బీదవాడిని చూసి ముగ్గురు కసురుకుంటూ, విసురుగ పక్కకు వెళ్ళిపోతారు. అక్కడి నుండి ఆ బీద వ్యక్తి వెళ్తూ ఒక గుడిసె ముందు ఆగి, ఆకలిగా ఉంది ఏమైనా పెట్టమంటాడు. ఆ గుడిసెలో ఉన్న వ్యక్తి తనకు ఉన్నదాంట్లోనే కొంత తీసి భోజనం పెడతాడు. భోజనం తిన్న తర్వాత బీదవాని వేషంలో వచ్చిన దేవతాపురుషుడు ప్రత్యక్షమై, భోజనం పెట్టిన బీదవాన్ని నిండుగా దీవిస్తాడు. ఆ సమయంలో ప్రక్కనే ఉన్న రాజకుమారులను చూస్తూ, తోటివారికి అవసరతలో ఉన్నవారికి సహాయం చేసే వారే అసలు ధనవంతులు, గుణవంతులు, సంస్కారవంతులంటూ హితబోధ చేస్తాడు. దీంతో ఆ ముగ్గురు రాజకుమారులు సిగ్గుతో తలదించుకుంటారు. ఇది కథే కావచ్చు కానీ వాస్తవాలను వెల్లడి చేస్తుంది. గమనించాలి. అవసరంలో ఉన్న ఇతరులకు సమయానుకూలంగా సహాయ పడటంలోనే సంతృప్తి, గొప్పతనం గోచరిస్తుంది.

ఒకటి మాత్రం వాస్తవం, సంపద ఎంతైనా ఉండవచ్చు కాని ఆ సంపద ఆత్మను రక్షించలేదనేది కఠోర సత్యం. సంపద కలిగి ఉండడం అనేది తప్పు కాదు కాని ఆ సంపద వలన కలిగే శోధనల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి. కేవలం ధనాన్ని, ఆస్తులను సంపాదించాలనే లక్ష్యంతో ఉంటే స్థితిమంతులం కావచ్చు. అదే పోకడ బలంగా కొనసాగితే మెల్లగ దురాశ అనేది చోటు చేసుకుంటుంది. ఇతరులకు చెందినది ఆశించడమే దురాశ అవుతుంది. “దురాశ దుఃఖానికి చేటు”గ ఏనాడో స్పష్టంగా చెప్పబడింది. పెడత్రోవ పట్టే కోరికలే దురాశకు కారణంగా ఉంటాయి. దురాశ కాదు, ధర్మాన్ని కలిగి ప్రవర్తించాలి. కనీస దయాదాక్షిణ్యాలను కలిగి జీవించడమే ధర్మానికి ఆధారం. దయ అంటే సకల జీవుల సుఖా:న్ని, శ్రేయస్సును కోరడమే. సమస్త ప్రాణుల (జీవుల) పట్ల దయాగుణం కలిగి ఉండటం అనేది దేవతల లక్షణం. బీదలకు సహాయం చేసేవారు ఆ సమయంలో వారికి దేవతల వలె కనిపిస్తారు. బీదలకు సహాయం చేయడం అంటే ఇహలోక సంపదల కన్న ధన్యకరమైనదని గ్రహించాలి. ఒక్క వాక్యంలో చెప్పాలంటే, సరైన అవసరతలో ఉన్న బీదలకు సహాయం చేస్తే దేవతలకు చేసినట్లే, దీనికై మన పురాణాలను పరిశీలిస్తే మరిన్ని వెల్లడవుతాయి. అవును విద్య ఉండాలి, విద్యతో పాటు వినియం ఉండాలి. విలువలతో సుగుణాలతో ఇతరులకు ఉపకారం చేసే జీవితాలు ధన్యమైనవి, అలాంటి వారి అందరికీ నా హృదయ పూర్వక వందనములు.



డాక్టర్ ఎం.ప్రభు దయాల్ - కొత్తగూడెం
పూర్వ ప్రిన్సిపాల్, గిరిజన విద్యా కళాశాల, భద్రాచలం
మాజీ సెనెట్ మెంబర్, కాకతీయ విశ్వవిద్యాలయం- వరంగల్
జీవిత సభ్యుడు. ఐ ఏ టి ఈ

# కరెంటు బిల్లులో సవరణ

## - సాంకేతిక లోపం కారణంగానే అధిక బిల్లు: అధికారులు



**భద్రాద్రి కొత్తగూడెం:** గ౦ఎం౦డౌ౦లం గుబేలుమనేలా వచ్చిన కరెంటు బిల్లును విద్యుత్ శాఖాధికారులు సవరించారు. కొత్తగూడెం పట్టణంలోని ఓ ఐస్‌క్రీమ్ షాపునకు శనివారం ఇచ్చిన కరెంటు బిల్లు రూ.12,35,191/%--%లుగా రావడంతో సదరు షాపు యజమాని దానిని వాట్సప్ స్టేటస్‌గా పెట్టుకోవడంతో వివిధ పత్రికలు, న్యూస్ ఛానళ్లలో పబ్లిష్ అయ్యి వైరల్‌గా మారింది. దీంతో ఆదివారం విద్యుత్ శాఖాధికారులు స్పందించారు. హుటాహుటిన షాపు వద్దకు చేరుకుని తిరిగి కొత్త బిల్లును ఇచ్చారు. సవరించిన బిల్లులో రూ.55,550/%--% వచ్చింది. కాగా బిల్లులు ఇచ్చే మిషన్‌లో సాంకేతిక లోపం కారణంగానే ఎక్కువ బిల్లు వచ్చిందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విద్యుత్ శాఖాధికారులు చెప్పారు. వినియోగదారులు ఎవరికైనా ప్రతినెల వచ్చే బిల్లుకంటే అధిక బిల్లు వస్తే విద్యుత్ శాఖాధికారులను సంప్రదించాలని, సమస్యను పరిశీలించి, సాంకేతిక లోపం కారణంగా బిల్లు అధిక మొత్తంలో వస్తే సవరిస్తామని వివరించారు.

# హే పుష్పక్ సమయం మర్చిపోయావా
## రవాణా సేవలపై ప్రయాణికులు అసహనం



**హైదరాబాద్:** శంషాబాద్ విమానాశ్రయం వెళ్లేందుకు ఏసీగార్డ్స్ స్టేజి వద్ద ఉదయం తొమ్మిది గంటలకు అరగంటకు పైగా వేచి చూశారు. పుష్పక్ బస్సు మాత్రం అక్కడ ఆగకుండానే వెళ్లింది. సమయమంతా వృథా కాగా ప్రైవేట్? ఆటోను మాట్లాడుకుని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ అనుభవం హైదరాబాద్?కు చెందిన మనోహర్ ఎదురైంది. ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని మనోహర్ తెలిపారు. దీంతో ఎయిర్‌పోర్టు నుంచి తిరిగి రావడానికీ పడిగాపులు తప్పటం లేదు.

ప్రైవేటు క్యాబ్?లకు అవకాశం : హైదరాబాద్? నుంచి విమానాశ్రయానికి నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తున్నారు. అందుకు రవాణాకు అనుగుణంగా ఉండేదుకు 60 పుష్పక్ బస్సులను గ్రేటర్ ఆర్టీసీ నడుపుతోంది. 60 శాతం ఆక్యుపెన్సీతో ఇవి నడుస్తున్నాయి. డ్రైవర్లు ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించడంతో పరిస్థితి అంత బాగాలేదు. దాంతో చాలా మంది ప్రయాణికులు ప్రైవేటు క్యాబ్?లను ఆశ్రయిస్తున్నారు. వాటి ధర ఎక్కువే. పుష్పక్ బస్సులను కంటోన్మెంట్?, మియాపూర్? - 2 డిపోల నుంచి విమానాశ్రయం వరకు డ్రైవర్లు నడుపుతున్నారు. బస్సులు ఎలాంటి సమయపాలన పాటించడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. దీంతో వారు క్యాబ్?ల వైపు మొగ్గుచూపుతున్నారు. ఆక్యుపెన్సీపై ప్రభావం పడుతోంది. భిన్నంగా ఉన్నాయని ప్రయాణికులు ఆవేదన : చెన్నై లాంటి నగరాల్లో తక్కువ ఛార్జీతోనే ఎయిర్‌పోర్టుకు ప్రజా రవాణా సదుపాయాలు కల్పిస్తున్నారు. కానీ ఇక్కడ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. దానికి తోడు పుష్పక్ బస్సు డ్రైవర్ల తీరు ఎవరికీ నచ్చడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు ఈ సమస్యను జటిలం చేస్తున్నాయి. ప్రమాదకర మలుపులతో భయపెడుతూ : శంషాబాద్ విమానాశ్రయం నుంచి మియాపూర్ క్రాస్‌రోడ్స్‌కు వెళ్లే పుష్పక్ బస్సులో ప్రయాణిస్తున్న సురేంద్ర అనే ప్రయాణికుడికి ఇలాంటి అనుభవమే ఎదురైంది. బస్సు బయలుదేరిన కొద్ది నిమిషాల్లోనే డ్రైవర్ ఒక చేత్తో ఫోన్‌ను ఆపరేట్ చేస్తున్నాడు. మరో చేత్తో స్టీరింగ్‌ను తిప్పుతూ ప్రమాదకరంగా బస్సు నడిపాడు. రంబుల్ స్ట్రిప్స్‌పై నెమ్మదిగా వెళ్లాలన్నది కూడా పట్టించుకోకుండా డ్రైవింగ్ చేస్తున్నాడు. దాంతో ప్రయాణికులు తీవ్రమైన అసౌకర్యానికి గురయ్యారు. ఇదేమని ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెంబర్లకు ఫోన్? చేయండి : నిత్య జీవితంలో అందరూ ప్రయాణాలు చేస్తూనే ఉంటారు. ఎప్పుడోసారి ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొనే ఉంటారు. అలాంటి సంఘటలు మళ్లీ మళ్లీ జరగకూడదనుకుంటే ఆ డ్రైవర్లపైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రయాణికులు కోరుతున్నారు. వారి దురుసు ప్రవర్తన వల్ల ఎవరి ప్రాణాలు చేయిజారకముందే ముందస్తుగా జాగ్రత్తపడడం చాలా అవసరముందని అభిప్రాయపడుతున్నారు. పుష్పక్ బస్సుల్లో అసౌకర్యం కలిగినా వెంటనే డిపో మేనేజర్లను 99592 26420 (మియాపూర్ డిపో-2), 99592 26143 (కంటోన్మెంట్ డిపో) నంబర్లలో అధికారులను సంప్రదించాలి. ఫిర్యాదులను చేయాలి. అప్పుడే సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయి. ప్రైవేట్? వాహనాల్లోనే ఎందుకంటే : రాపిడో వంటి వాటిల్లో ఆటోను బుక్? చేసుకున్న తక్కువ సమయంలోనే వస్తుందని, ఏ విధమైన ఆలస్యం ఉండదని ప్రయాణికులు అంటున్నారు. అనుకున్న సమయానికి చేరుకోవచ్చని, డ్రైవర్ల తీరుపై ఆందోళన చెందాల్సిన పనిలేదని, గా వెళ్లవచ్చని, సౌకర్యవంతంగా ఉంటుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

# అంగన్వాడీ పిల్లలకు యూనిఫాం
## రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు రంగం సిద్ధం


**హైదరాబాద్:** సాధారణంగా పాఠశాలలో ఏకరూపు దుస్తులు ధరించడం వల్ల పిల్లల్లో సమానత్వ భావన కలుగుతుంది. అయితే ఇదే విధానాన్ని ఇకపై అంగన్వాడీ కేంద్రాలలోనూ అమలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. వివరాల్లోకి వెళితే,అంగన్?వాడీ కేంద్రాల పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల తరహాలోనే పూర్వప్రాథమిక విద్యనభ్యసించే అంగన్?వాడీ పిల్లలకు దుస్తులు అందించి విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావటానికి ఏర్పాట్లు చేస్తోంది. కాగా ఖమ్మం జిల్లాలో 19,392 మందికి రెండు జతల చొప్పున అందజేసేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది.ఎందుకీ దుస్తులు : అంగన్?వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. ఈ నేపథ్యంలో నర్సరీ పాఠశాలలకు దీటుగా వీటిని తీర్చిదిద్దటానికి చర్యలు చేపడుతోంది. ఏకరూప దుస్తులు ధరించడం ద్వారా పిల్లల్లో బాల్యం నుంచే క్రమశిక్షణ అలవడుతుంది. అలాగే ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా అందరూ ఒకే దుస్తుల్లో కనిపించడం వల్ల పేద, ధనిక వ్యత్యాసాలు తొలగిపోయి సమానత్వం పెంపొందుతుంది. ఆకర్షణీయమైన దుస్తులు పిల్లలను అంగన్?వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రోత్సహిస్తూ హాజరు శాతం పెంచటానికి దోహదపడతాయి.ఆర్థక అంశాలకు ప్రాధాన్యం : ప్రభుత్వం ఏకరూప దుస్తులు ఉచితంగా అందించి తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. దుస్తుల తయారీ బాధ్యతను మహిళాశక్తి సంఘాలకు అప్పగించి ఉపాధి, భరోసా కల్పిస్తుంది. అంగన్వాడీ కేంద్రాలకు హాజరయ్యే 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ఈ దుస్తులను అందిస్తుంది. ప్రత్యేక రకాలను ఎంపిక చేసి డిజైన్లను రూపొందించింది. బాలురకు చొక్కా, నిక్కరు, బాలికలకు ఫ్రాక్ (గౌను) సాధారణంగా ఉండేలా యూష్? కలర్, ఎరుపు రంగు ఫ్లోరల్ రంగులతో ఆకర్షణీయమైన కలయికలో దుస్తులను సిద్ధం చేసింది. ఒక్కో చిన్నారికి రెండు రంగులకు చెందిన రెండు జతలను అందజేస్తుంది.పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు : మరోపక్క రాష్ట్రంలోని చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేస్తోంది. అంగన్?వాడీ కేంద్రాలకు పూర్వ ప్రాథమిక విద్య





కోసం వచ్చే పిల్లలందరికీ క్రమం తప్పకుండా పాలు అందించనున్నారు. సర్కారు ఉదయం పూట అల్పాహారం కింద ఉప్మా ఇస్తారు. అయితే అంగన్వాడీల్లోని 3 నుంచి 6 ఏళ్ల వయసున్న పిల్లలకు ఇప్పటి వరకు ఒక పూట అన్నం అందిస్తూ రోజుకు ఒక గుడ్డు చొప్పున ఇస్తున్నారు. ఇప్పుడు వీరికి అదనంగా 100 మిల్లీ లీటర్ల పాలు, ఉదయం అల్పాహారం కూడా ఇవ్వాలని అధికారులు ప్రణాళికలు రూపొంది స్తున్నారు.చిరుధాన్యాలతో పాటు పల్లి చిక్కీలు : జాతీయ స్థాయిలో పోల్చితే రాష్ట్రంలోని చిన్నారులు వయసుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు, బరువు సరిగా లేనట్లు సర్వేల్లో వెల్లడైంది. ఈ లోపాన్ని అధిగమించేందుకు పలు కార్యక్ర మాలను, పోషకాహార ప్రణాళికను సంబంధిత శాఖ సిద్ధ చేస్తోం ది. కౌమార బాలికలకు చిరుధాన్యాలతో పాటు పల్లి చిక్కీలు ఇస్తున్న ప్రభుత్వం కొత్తగా వారికి అదనపు పోషకాహారం ఇవ్వాలని ఆలోచన చేస్తోంది.వంద రోజులు న్యూట్రిషన్? మిషన్? : ఈ మేరకు వంద రోజుల న్యూట్రిషన్ మిషన్? ప్రచారాన్ని త్వరలోనే నిర్వహించనుంది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ప్రజాసంబంధాల, పంచాయతీరాజ్?, వైద్య ఆరోగ్య, పౌరసరఫరాలు, విద్య, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలను సమన్వయం శిశు సంక్షేమశాఖ ముందడుగు వేయనుంది.

# బడాబాబులూ ‘కూర’ మృగాళ్లే! - ఇది హెూదాకు చిహ్నామా విలువల పతనమా?



**ఖమ్మం,:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో వన్యప్రాణుల(అడవి జంతువుల) వేట నిత్యకృత్యంగా మారుతోంది. సమాజంలో గౌరవప్రదమైన స్థానాల్లో ఉన్నవ్యక్తులు ఈ వేటలో భాగస్వాములవటం, వేటాడిన మాంసాన్ని కొనుగోలు చేస్తుండటమనేది ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల వెలుగుచూస్తున్నటున్నటువంటి కేసుల్లో సామాన్య వేటగాళ్లతో పాటు సమాజంలో పలుకుబడి కలిగిన వ్యక్తులు కూడా చిక్కుకోవటం లాంటి ఘటనలు చూస్తుంటే అడవి జంతువులకు భద్రత ఎక్కడుందనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.వేటగాళ్లకు పరోక్ష ప్రోత్సాహం : వేటగాళ్లు అడవుల్లో మాటువేసి వన్యప్రాణులను వేటాడిన తర్వాత కొనుగోలుదారులు ఎవరనే సమాచారాన్ని సేకరించి వారికి రహస్యంగా చేరవేస్తున్నారు. ఆందోళనకు గురిచేసే విషయం ఏమిటంటే రక్షణ బాధ్యత వహించాల్సిన వ్యక్తులే అక్రమంగా వేటాడిన మాంసాన్ని కొని వేటగాళ్లకు పరోక్షంగా ప్రోత్సాహిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎక్కడో అడవుల్లో వేటాడినటువంటి జంతువుల మాంసం వారాంతాల్లో(శని, ఆదివారాల్లో) పట్టణాలకు తరలివస్తుండటం ఈ వాదనకు బలం చేకూర్చుతోంది. ఫారెస్ట్ డిపార్ట్?మెంట్ అధికారులు సైతం ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నారు. సమాజంలో ఉన్నతస్థానాల్లో ఉన్నవారు ఇతరులకు చెప్పాల్సినవారే తమ విందులు, వినోదాల కోసం అడవి జంతువుల మాంసాన్ని కొనుగోలు చేస్తున్నారని చెబుతున్నారు.

# ఏందయ్యా ఇది.. పగలు రాజకీయం..
## రాత్రి గాల్లోకి నిమ్మకాయలు లేపుతూ

**కొత్తగూడెం జిల్లా :** టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందుతున్నా.. ప్రజల్లోని మూఢనమ్మకాలు మాత్రం వీడటం లేదు. తాజాగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో చోటుచేసుకున్న క్షుద్రపూజల ఘటన ఈ విషయాన్ని మరోసారి రుజువు చేసింది. ఒక మాజీ సర్పంచ్ అభ్యర్థి అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఈ తాంత్రిక పూజలకు పాల్పడుతున్నారని ఆరోపణలు రావడంతో.. గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు.గాల్లో నిమ్మకాయ, రక్త తర్పణాలు.దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అభ్యర్థి నారపోగు నాగరాజు.. పగలు రాజకీయ నాయకుడిగా చలామణి అవుతూ.. రాత్రి సమయాల్లో ఈ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాగరాజు ఒక మాంత్రికుడిని తీసుకొచ్చి ఈ క్షుద్ర పూజలు చేయిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ పూజల్లో భాగంగా అన్నం రాసులపై జంతువుల మాంసం ఉంచి రక్త తర్పణాలు ఇస్తున్నట్లుగా గుర్తించారు.ముఖ్యంగా.. తాంత్రిక విద్యలతో నిమ్మకాయను గాల్లో నిలబెడుతూ ప్రదర్శించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ ) కావడంతో గ్రామస్తుల్లో భయం పెరిగింది. అమాయక గిరిజనుల అమాయ ుకత్వాన్ని సొమ్ము చేసుకోవడానికి.. వారిని వస్తున్నాయి. ాగరాజుకు గతంలో కూడా ఫేక్ పాస్ పుస్తకాల కేసులో జైలు శిక్ష అనుభవించిన చరిత్ర ఉందని, క్రిమినల్ మెంటాలిటీ కలిగిన ఇతను డబ్బే ధ్యేయంగా ఇలాంటి మూఢనమ్మకాలు వ్యాపింపజేస్తున్నాడని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రశాంతంగా ఉన్న తమ గ్రామంలో ఇటువంటి తాంత్రిక పూజలకు పాల్పడే వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, యువత డిమాండ్ చేస్తున్నారు. మూఢనమ్మకాల పేరుతో అమాయక ప్రజలను మభ్యపెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్న మాజీ సర్పంచ్ నాగరాజుపై పోలీసులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.మారుమూల గిరిజన గ్రామాల్లో ఇలాంటి క్షుద్రపూజలు, నరబలులు వంటివి జరగకుండా ఉండేందుకు మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని పలువురు నాయకులు, మేధావులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సాంకేతిక యుగంలో కూడా ఇలాంటి అనాగరిక పనులు జరగడంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# హుస్సేన్ నగర్ అభివృద్ధి కావాలంటే ఎంఐఎం బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి

### సర్పంచ్ అభ్యర్థి మౌన్నీసా బేగం తరపున గులాం అహ్మద్ ప్రచారం





**మల్లాపూర్, డిసెంబర్ 07:**-మల్లాపూర్ మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలంటే ఎంఐఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మౌన్నీసా బేగం హుస్సేన్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం అధినేత భారీశ్వర అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం మల్లాపూర్ మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామంలో ఎంఐఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మౌన్నీసా బేగం తరపున గులాం అహ్మద్ హుస్సేన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ మౌనిసా బేగంను గెలిపిస్తే చిన్న గ్రామపంచాయతీ అయినా హుస్సేన్ నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించే బాధ్యత ఎంఐఎం పార్టీదేనన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి జిల్లాకు సంబంధించిన మంత్రి సంబంధిత ఎమ్మెల్యేతో మాట్లాడి హుస్సేన్ నగర్ గ్రామంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలను పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తామన్నారు ఈ గ్రామానికి నిర్మల్ పురస్కారం అవార్డుతో పాటు శుభ్రం అవార్డు 100% పారిశుద్ధ్యనికి సంబంధించిన అవార్డులను సైతం బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కృషితో వచ్చేట్లు చూస్తామన్నారు ఎక్కువ శాతం నిధులను మంజూరు చేయించి జగిత్యాల జిల్లాలోని మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దే బాధ్యతను ఎంఐఎం పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గతంలో గ్రామపంచాయతీని ఏకగ్రీవం చేస్తే 10 లక్షల ప్రోత్సాహకం ఇస్తామని ఆనాడు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడైనా మౌనిస బేగం ను గెలిపిస్తే సుమారు కోటి రూపాయలతో గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో సంక్షేమం అభివృద్ధి పథంలో తీసుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, జగిత్యాల కోరుట్ల మెట్పల్లి నాయకులు అఖీల్, అబ్దుల్ రఫీ, వాజిద్, సుమేర్, రహీం, షెహబాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు మండలంలో 23 మంది బాధితులకు రూ. 17,80,793 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు







**డిసెంబర్ 7 ఎన్టీఆర్ జిల్లా** పెనుగంచిప్రోలు మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. వారి మెడికల్ బిల్లులను స్థానిక నాయకులు ద్వారా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగానే, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫార్సు చేశారు. దీంతో మంజూరు అయిన మొత్తం రూ. 17,80,793 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండలంలోని 23 మంది లబ్ధిదారులకు పెనుగంచిప్రోలు గ్రామంలోని పాత సినిమా హాల్ సెంటర్‌లో గల ఆర్కే ఫంక్షన్ హాల్‌లో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి, గ్రామంలోని తూర్పు బజార్‌లో గల డా .బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడాలి అనే భావనతోనే సీఎం నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఎంతో పారదర్శకంగా అమలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికైనా వైద్య సమస్యలు వచ్చినప్పుడు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ బాధలను మా బాధలుగా భావించి, అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం నుంచి మీకు అందించే బాధ్యత నాదేనని అన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, సురక్షితంగా ఉండడం నా ప్రధమ కర్తవ్యంగా భావిస్తున్నాను. అని" అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగంచి ప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య మరియు వివిధ గ్రామాల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

### రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరుతూ రైతు సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 10 న సిపిఐ ఆధ్వర్యంలో ఆస్పరిలో రోడ్డు దిగ్బంధన నిరసన జయప్రదం చేయండి

### ఆస్పరి లో జరుగు రోడ్డు దిగ్బంధన నిరసన కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ రాక.

### పత్తి పంటను క్వింటాలు 12 వేలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

### కేంద్ర ప్రభుత్వం పత్తిలో తేమశాతం 12 శాతము నుండి 20 శాతానికి పెంచి సీసీఐ ద్వార కొనుగోలు చేయాలి.

### బి.గిడ్డయ్య...సిపిఐ జిల్లా కార్యదర్శి



**ఆస్పరి డిసెంబర్ 7**రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యలు పరిష్కరించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అధిక వర్షాలు, తుఫానుల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు డిసెంబర్ 10న ఆస్పరి లో జరిగే రోడ్డు దిబ్బందన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య రైతులకు, ప్రజలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఈరోజు మండల వ్యాప్తంగా ప్రచార జీపు జాతను ప్రారంభించి మాట్లాడుతున్న జిల్లాలో అధిక వర్షాలు తుఫానులు కారణంగా రైతుల పండించిన ఉల్లి, టమోటా, పత్తి, వేరుశనగ పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని, పత్తి రైతుల బాధలు వర్ణాతీతం అని, రైతులు పత్తి పంటను అమ్ముకోవడం చాలా ఇబ్బందికరంగా మారిందని సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం రకరకాల షరతుల తో రైతులను వేధిస్తున్నారని దీని కారణంగా రైతులు పత్తి పంటను అమ్ముకోలేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, తేమ శాతం 12 శాతం పైగా ఉందని పత్తిని సీసీఐ ద్వారా కొనకుండా తిరస్కరిస్తున్న కారణంగా బయట తక్కువ రేటుకి పత్తిని అమ్ముకొని నష్టపోతున్నారని తక్షణమే షరతులను తొలగించి, పత్తి లో 20 తేమ శాతం ఉన్నప్పటికీ, సిసిఐ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో డిసెంబర్ 10న నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మండల కేంద్రమైన ఆస్పరిలో జరుగు రోడ్డు దిగ్బంధనం నిరసన కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొంటున్నారు కావున ఆస్పరి మండల వ్యాప్తంగా రైతు సోదరులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి సహాయ కార్యదర్శి రమేష్ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు ఆంజనేయ అధ్యక్షులు బడే సాబు సీనియర్ నాయకులు రామాంజిని ధనుంజయ నల్లన్న హాజరు కావడం జరిగింది

# ప్రభుత్వం అందజేస్తున్న పోషన్ పక్వాడ పథకం



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 7:**శ్రీకాళహస్తిలోని సిడిపిఓ కార్యాలయం నందు మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని శాంతి దుర్గ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణీలకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పోషన్ పక్వాడ పథకం కింద పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శాంతి దుర్గ మాట్లాడుతూ. బాల్య వివాహాలపై ప్రతి అంగన్వాడి కార్యకర్త తమ అంగన్వాడి పరిధిలోగల ప్రతివారికి, కిశోర బాలికలకు అవగాహన కల్పించాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు కృషిచేసి బాలికలకు అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణీలకు బాలింతలకు అంగన్వాడి కేంద్రం ఇచ్చే పోషణ్ పక్వాడ పథకం ద్వారా వచ్చే పౌష్టికాహారాన్ని గర్భిణీలు బాలింతలు క్రమం తప్పకుండా భుజించాలని ,తద్వారా బాలింతలకు గర్భవతులకు పోషక విలువలు శరీరానికి లభిస్తాయి తెలియజేశారు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు విరివిగా ఉపయోగించడం వలన అధిక పోషకాలు లభిస్తాయని వివరించారు. పాలు, కోడిగుడ్లు, పప్పు ధాన్యాలు వినియోగించడం వలన వాటిలో అధికంగా కాల్షియం శాతం కలిగి ఎముకలు బలంగా ఉండడానికి మరియు ప్రసవం జరిగే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా సహాయపడతాయని తెలిపారు. బాలింత ఇందు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం. అందజేసిన పోషన్ పక్వాడ పథకంద్వారా తమకు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి సిబ్బంది నెలకు రెండు పర్యాయములు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందజేస్తున్నారని తద్వారా మేము పదార్థాలను భుజించి ఆరోగ్యంగా ఉంటున్నామని మహిళ శ్రీ శ్రీ లక్ష్యంగా పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి వారు ధన్యవాదాలు తెలియజేశారు.

# కార్యాచరణ రూపొందించిన సిద్దవటం జేఏసీ



**సిద్దవటం డిసెంబర్ 7** :సిద్దవటం మండలాన్ని రాయచోటిలో కలుపుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్స్ పైన సిద్దవటం జేఏసీ సభ్యులు మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రమైన సిద్దవటంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశమై కార్యాచరణ రూపొందించారు. సోమవారంనాడు మండలంలోని ప్రజలు స్వచ్ఛందంగా కడప జిల్లా కలెక్టరు గారికి ఎవరి అభిప్రాయాలు వారు అర్జీ రూపంలో రాసి కలెక్టరు గారికి అందచేయాలని పిలుపునిచ్చారు. మండలాన్ని రాయచోటిలో కలిపితే ప్రజలకు జరిగే నష్టాన్ని వివరిస్తూ పేపరుపై రాసి ప్రతి ఒక్కరూ సోమమారం కలెక్టరు కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ లో అర్జీలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా సాయంత్రం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలల్లోని గ్రామాలలో వున్న ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొవ్వొత్తులను, దీపాలను వెలిగించి శాంతియుత నిరసన ప్రదర్శనలు చేయాలని కోరారు. త్వరలో భారీ ర్యాలీ మానవహారం, రిలే నిరాహారదీక్షలు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జెఏసి నాయకులు స్దానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# తెట్టు గ్రామం యువకులను జనసేన పార్టీ లోకి ఆహ్వానించిన తంబళ్లపల్లి జనసేన పార్టీ ఇంచార్జి





**తంబళ్లపల్లి ::**తెట్టు గ్రామానికి చెందిన సిరాజ్ కుమారుడు హర్షి గారిని జనసేన పార్టీలోకి ఆహ్వానించి సభ్యత్వం కల్పించారు తెట్టు గ్రామానికి చెందిన సిరాజ్ కుమారుడు హర్షి గారిని జనసేన పార్టీ తంబళ్లపల్లి నియోజకవర్గ ఇంచార్జి పోతుల సాయినాథ్ గారి ఆధ్వర్యంలో, కురబలకోట మండల నాయకుడు శెట్టి రాజేష్ గారు మరియు తెట్టు గ్రామం జనసేన నాయకుడు భరత్ నాయక్ గారు ముందుండి పార్టీలోకి ఆహ్వానించి సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి పోతుల సాయినాథ్ గారు మాట్లాడుతూ శెట్టి రాజేష్ టీం మరియు భరత్ నాయక్ గారు చేస్తున్న సేవలను అభినందిస్తూ, పార్టీని ప్రజలలో మరింత బలంగా తీసుకెళ్లేందుకు జనసైనికులందరూ అఖండంగా పనిచేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని యువకులు పార్టీ బలోపేతానికి ముందడుగు వేస్తుండటం ఆనందకరమని ఆయన పేర్కొన్నారు.

## కాణిపాకం పాలకమండలి ట్రస్ట్ సభ్యులుగా ఎన్నికైన కుప్పం జనసేన ఇంచార్జ్ డాక్టర్ నరేష్ గారి సన్మాన మహోత్సవ సభ...





**మసనపల్లి ::**కాణిపాకంలో ఈరోజు అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కూటమి పార్టీల ప్రముఖులు, కార్యకర్తలు, వీర మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మహోత్సవ సభకు పూతలపట్టు ఎమ్మెల్యే శ్రీ మురళి గారు అధ్యక్షత వహించగా, చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురజాల జగన్ గారు, జనసేన పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు శ్రీ పసుపులేటి హరిప్రసాద్ గారు, రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ శ్రీమతి దారం అనిత గారు ప్రత్యేక అతిథులుగా హాజరై, నూతన పాలకమండలి చైర్మన్ గారిని మరియు సభ్యులను ఘనంగా సత్కరించడం జరిగింది. కుప్పం ప్రాంత అభివృద్ధి దిశగా డాక్టర్ నరేష్ గారి సేవలు మరింత బలపడాలని అందరూ ఆకాంక్షించారు.

# కారుతో సహా తొమ్మిది ఎర్రచందనం బిల్లేట్స్ స్వాధీనం



**భాకరాపేట, డిసెంబర్ 7:** :తిరుపతి జిల్లా అటవీ శాఖాధికారి వి. సాయిబాబా ఆదేశాల మేరకు భాకరాపేట రేంజ్ అటవీక్షేత్రాధికారి ఎన్. వెంకటరమణకు 05.12. 2025 వ తేదీ రాత్రి సుమారు 10 గంటలకు రాబడిన రహస్య సమాచారం మేరకు చిన్నగొట్టిగల్లు, మంగళంపేట మీదుగా ఎర్రచందనం దుంగలు తమిళనాడు రాష్ట్రానికి అక్రమరవాణా చేయుచున్నారని రాబడిన అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు వెంటనే అప్రమత్తమై ఎన్. వెంకటరమణ తన రేంజ్ సిబ్బందితో కలసి భాకరాపేట మంగళంపేట రోడ్ నందు పూజారివాండ్లపల్లి రెడ్డి చెరువు దగ్గర వాహనాలను తనిఖీచేస్తుండగా 06.12.2025 వ తేదీ తెల్లవారుజామున 03.00 గం.లకు అనుమానిత కారు రావడం గమనించి కారు ను ఆపగా, కారు ను వదిలి కొందరు వ్యక్తులు పారిపోయారు. చుట్టుప్రక్కల వెతగగా చీకటి గా ఉండడం వలన ముద్దాయిలు పట్టుబడలేదు. తరువాత సదరు కారులో పరిశీలించగా చెక్కబడిన 09 ఎర్రచందనం బిల్లేట్స్, బరువు 161 కిలోలు వుండినవి. పారిపోయిన ఎర్రచందనం స్మగ్లర్ల కోసం గాలింపుచర్య జరుగుతున్నది. ఈ ఎర్రచందనం బిల్లేట్స్ మరియు కారుతో సహా సుమారు 10 లక్షలు మతింపు వేయడమైనదని వెంకటరమణ తెలిపారు. పై దాడిలో అటవీ సిబ్బంది ఎఫ్.బి.ఓ లు ఎం.సదాశివయ్య,వై. రాజేష్ కుమార్,జే.బి.నిఖిల్, డ్రైవర్ ఎన్.రోహిత్, మరియు ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

# నీటి సంపులో పడి ఇద్దరు కూలీలు మృతి





**బ్రహ్మసముద్రం డిసెంబర్ 7** పాల వెంకటాపురం గ్రామంలో ఆదివారం ఉదయం మామిడి తోటలో జరిగిన విషాదం అక్కడి గ్రామస్తులను, కూలీలను తీవ్ర విషాదంలో ముంచేసింది. కూలీ పనికి వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు పొరపాటున నీటి సంపులో పడి మృతి చెందడం విషాదాన్ని నింపింది. కళ్యాణదుర్గానికి చెందిన తలారి వెంకటేష్ కుటుంబం జీవనం సాగించేది కూలీ పనులపైనే. పాలవెంకటాపురం గ్రామంలో రైతు అమర శేష అనే రైతు మామిడి తోటను కౌలుకు తీసుకున్నారు. ఆదివారం ఉదయం తోటలో మందు పిచికారి పనికి వెళ్లిన తలారి వెంకటేష్ కుమారులు తలారి నాగేంద్ర (35), తలారి చరణ్ (26) రోజువారీ కూలీకి వెళ్ళి ఇంటి భారాన్ని పంచుకునే యువకులు. పనిలో మధ్యలో దాహం వేసి నీళ్లు తాగే ఉద్దేశంతో తోటలో ఉన్న నీటి సంపుకు చేరుకున్నారు. మొదట సంపులోకి దిగిన నాగేంద్ర కాలుజారి నీటిలో పడిపోగా, తమ్ముడైన చరణ్ అన్నను కాపాడే ప్రయత్నంలో వెంటనే లోపలికి దిగాడు. కానీ ఇద్దరికీ ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయి ప్రాణాలు కోల్పోయారు. అన్నను వదిలి వెళ్లని తమ్ముడు, తమ్ముడిని రక్షించాలనుకున్న అన్న ఇద్దరూ మృత్యువాత పడ్డారు. కొన్ని నిమ

# సీఎం రమేష్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శ.





**ఏలూరు/కడప, డిసెంబర్ 07** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను ఈరోజు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శిం చారు. కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తి గ్రామంలో సీఎం రమేష్ మాతృమూర్తి కొద్ది రోజుల క్రితం మరణించగా, ఇవాళ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రమేష్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.పార్లమెంటు శీతాకాల సమావేశాల నిమిత్తం ఢిల్లీ లో ఉన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు పలువురు ఎంపీలు ఈరోజు తమ సహచర ఎంపీ సీఎం రమేష్ ను పరామర్శించేందుకు ప్రత్యేకంగా కడప వచ్చారు. వీరిలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్, గత లోక్ సభలో ఎంపీగా ఉండి ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న పర్వేష్ వర్మ, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఇతర లోక్ సభ ఎంపీలు, పులివెందుల టీడీపీ ఇంచార్జి బీటెక్ రవి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

# యాడికి శ్రీ అయ్యప్ప స్వామి 36వ గ్రామోత్సవము





**యాడికి డిసెంబర్ 7**ఆదివారము సోమవారము రెండు రోజులు ఘనంగా నిర్వహిస్తున్నామని ఆదివారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ ఆరుద్ర నక్షత్రంలో కాశీ విశ్వేశ్వర స్వామి కి రుద్రాభిషేకము పంచామృతాభిషేకము మహాభిషేకము అయ్యప్ప స్వామికి విశేష అభిషేక కార్యక్రమాలు నిర్వహించి గణపతి హోమంతో పూజలు మొదలవుతాయని గణపతి హోమము ఇప్పటివరకు 36 సార్లు చంద్రయ్య శెట్టి ఆదిత్య గ్రూప్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అనంతరం పంచ హారతులు మహా మంగళహారతి భక్తుల స్వహస్తాలచే పుష్పాభిషేకము మధ్యాహ్నం అన్న ప్రసాదము రాత్రికి పడిపూజ అల్పాహార కార్యక్రమము సోమవారం ఉదయం కన్య స్వాముల పూజ స్వాముల పేట తుళ్ళి నాట్యాలతో మొదలైన కార్యక్రమాలు సోమవారము స్వామివారి రథోత్సవము 108 దీపాలతో చిన్నారులతో రతము వెంట శోభాయాత్ర నిర్వహిస్తామని అయ్యప్ప మహిషాసుర మర్దని దుర్గా శక్తి భద్రకాళి వేషధారణలో నృత్య ప్రదేశములు యాడికి పురవీధుల్లో తిరుగుతూ ఓం స్వామియే శరణమయ్యప్ప స్వామి దిదకతోంతో ం అయ్యప్ప దింధకతోంతో అంటూ నినాదాలతో ఊరేగింపు నిర్వహిస్తామని అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ వారు తెలియజేశారు గంగవరం చంద్రయ్య శెట్టి ఆదిత్య గ్రూప్ పరంధామయ్య బండారు మణికంఠ కండ్లపల్లి కోటేశ్వరుడు భీమరాజు భూపాలం గిరి యప్ప పోకూరు మురళి దుర్గా కూల్డ్రింక్స్ లక్ష్మీ జువెలర్స్ షణ్ముఖ రెడ్డి నీలూరు చంద్రశేఖర్ రెడ్డి కొమ్మ ఈశ్వర్ రెడ్డి కాసా సుశీలమ్మ చంద్రమోహన్ బొంబాయి ఉమాదేవి రమేష్ నాయుడు నగరి రంగడు దాసరి శ్రీనివాసులు మరికొందరు అయ్యప్ప భక్తులచే ఈ కార్యక్రమం అంతా విజయవంతం చేయడం జరుగుచున్నది

# రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ ని కలిసిన జనసేన నాయకులు.......







**దేవీపట్నం :** రంపచోడ వరం నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బొజ్జి రెడ్డి ని ఆత్మీయ సత్కారం చేసిన నియోజకవర్గ జనసేన నాయకులు రంపచోడ నియోజకవర్గం జనసేన ఆర్పీ కళ్యాణమండపం నందు జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి త్వరలో మంగళ గిరి పార్టీ ఆఫీస్ నందు జరిగే జనవాని కార్యక్రమంలో మన నియోజకవర్గ పరిధిలోని ఉన్న సమస్యలు తెలిజేయలని కోరారు ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల అధ్యక్షులు పీఆర్పీ శ్రీను గంగవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కుంజం సిద్దు, దేవీపట్నం మండల అధ్యక్షులు చారపు వెంకట రాయుడు, చింతూరు మడివి రాజు, వై.రామవరం నాయకులు కృష్ణ రెడ్డి, రాజు,జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు రాజేంద్ర, నియోజకవర్గ వీర మహిళలు పండా వర వరలక్ష్మి, విశాలాక్షి, అరుణ, నియోజకవర్గ నాయకులు రాగల సురేష్,విశ్వనాధ్, సాయి,రవి,దొర బాబు,శ్రీనివాస్ దొర, సందీప్ బి,దుర్గ ప్రసాద్, సురేష్, పోతురాజు, భారీ ఎత్తున జనసేన నాయకులు హాజరయ్యారు

# బాధిత కుటుంబ సభ్యుల నిరసన...



**రేణిగుంట :** రేణిగుంట మండలంలోని గురవరాజు పల్లి లో రాత్రి మేమెవ్వరు ఇంటిలో లేని సమయంలో స్థానిక టిడిపి నాయకులు ఖాదర్ భాష, తిరుపతి మునికృష్ణ మాటలు విని రెవెన్యూ అధికారులు మా ఇంటిని నేలమట్టం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉన్న సామాన్లు సైతం ధ్వంసం అయ్యాయని, మేము ఇప్పుడు రోడ్డులో ఉండాల్సిన పరిస్థితి నెలకొని ఉందని దీనికి సరైన సమాధానం వచ్చేంత వరకు ఇల్లు కూల్చేసిన ప్రదేశాన్ని వదిలి వెళ్ళమని గురవరాజు పల్లి లోని ఇల్లు కూల్చేసిన ప్రదేశంలో మైమూన్ కుటుంబ సభ్యులు బైఠాయించారు. తమకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గారు, సీఎం చంద్రబాబు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమది ప్రభుత్వ భూమి అయితే పక్కనే ఖాదర్ బాషా కట్టుకొని కాపురం ఉంటున్న ఇల్లు కూడా ప్రభుత్వ భూమి అని అన్నారు. పక్కనే ఉన్న ఇల్లులు వదిలేసి మా ఇల్లును మాత్రమే కూల్చివేశారు. టిడిపి నాయకులు రెవెన్యూ అధికారులను పావులుగా వాడుకున్నారని ఆరోపించారు.

# దివ్యంగులకు ఏడు వరాలను, ఇంద్రడనుస్సు పేరిట ప్రకటించిన కూటమి ప్రభుత్వం బడేటి చంటి

**ఏలూరు, డిసెంబర్ 7** దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంద్రధనుస్సు పేరిట ఏడు వరాలను ప్రకటించడం దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో తేటతెల్లం చేస్తుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. దివ్యాంగుల హక్కులు కాపాడటంతో పాటు వారికి తగిన గౌరవం అందించాలన్న ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ఏలూరు రామచంద్రరావు పేట లోని కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం ఏపీ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం జరిగిన సదస్సులో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ దివ్యాంగులకు సరైన అవకాశాలు కల్పిస్తే వారు అసాధ్యాలను సైతం సుసాధ్యం చేయగలరన్న నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు వారి సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యంతో పాటు మరో ఆరు వరాలను ప్రకటించి దివ్యాంగుల ముఖాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చిరునవ్వులు చిందించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగుల పెన్షన్ మొత్తాన్ని ఆరువేల రూపాయలకు పెంచినట్లు ఆయన గుర్తు చేశారు. ఏలూరులో దివ్యాంగుల భవన్ నిర్మాణానికి తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. దివ్యాంగులకు ఏ అవసరం ఉన్నా తనను నేరుగా కలవవచ్చునని, వారి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే బడేటి చంటి భరోసా ఇచ్చారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ఇంద్రధనుస్సు పేరుతో ఏడు వరాలను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు దివ్యాంగులు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వలన దివ్యాంగులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ డీఎవిస్సి ఏసి చైర్మన్ జి నారాయణస్వామి, దివ్యాంగుల సంక్షేమ శాఖ మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్, దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రబాబు, జిల్లా అధ్యక్షులు కుందేటి జయరాజు, గౌరవాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఏలూరు కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, సిపిఐ నాయకులు మన్నవ కృష్ణ చైతన్య, పల్లెం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





# బాల చైతన్య స్ఫూర్తి క్రీడల ఏర్పాట్లను పరిశీలించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా**

జగయ్యపేట పట్టణంలోని ఈరోజు 14వ బాల చైతన్య స్ఫూర్తి క్రీడా ఉత్సవాలు రేపు అనగా 08.12.2025 సోమవారం ఉదయం ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఈరోజు జగ్గయ్యపేటలోని జీ.వి.జే. జెడ్ పి హెచ్ ఐ స్ స్కూల్. బాయ్స్ హై స్కూల్లో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ బ్రహ్మశ్రీ శ్రీ గెంటెల వెంకటరమణ (గురువు) స్ఫూర్తితో ప్రారంభమైన బాల చైతన్య స్ఫూర్తి క్రీడలు ఈసారి మరింత విస్తృతంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. క్రీడల ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ నైపుణ్యం, పోటీ భావన పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ క్రీడా ఉత్సవాల్లో పాల్గొని, పిల్లలకు మరింత ప్రోత్సాహం అందించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, డీసీ కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, పీడీఎం.. శ్రీనివాసరావు, వివిధ పాఠశాలల పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.





# 2009- 10 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శెట్టూరు మండలం డిసెంబర్ 7**శెట్టూరు మండలం ములకలేడు ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు 15 సంవత్సరాలు తర్వాత గెట్ టుగెదర్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి అందరూ కూడా పదవ తరగతి వరకు చదివిన జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు.ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా కలిసి చాలా సంతోషంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయుడు గా పనిచేసిన ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి అందరూ బాగా చదివి ఏదో ఒక వృత్తిలో పనిచేస్తూ ఉన్నారు. కొంతమంది జాబ్ చేస్తూ ఉన్నారు. మంచి అభివృద్ధిలో ఉన్నారు అప్పుడు జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. రిటైర్డ్ హెచ్ఎం స్థానికంగా ఉన్నటువంటి పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో కష్టపడినటువంటి ప్రధానోపాధ్యాయుడు పాలనాయక్ మాట్లాడుతూ విద్యార్థుల దశలో ఉన్నప్పుడు క్రమశిక్షణతో జీవిస్తే ప్రతి ఒక్కరికి గౌరవం ఉంటుం దని సమాజంలో అభివృద్ధి చెందుతాడని చెడు మార్గంలో వెళితే ఎప్పటికైనా అటువంటివారు అభివృద్ధిలోకి రారని ఈ సందర్భం గా చెప్పడం జరిగింది.మిగిలిన ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల గురించి మాట్లాడుతూ విద్యార్థులతో ఉన్న గురు శిష్యుల సంబంధం గురించి ప్రతి ఒక్క విద్యార్థి కూడా అభివృద్ధి లోకి రావాలని కోరుకుంటాడని 15 సంవత్సరాలు క్రితం జరిగిన సంఘటనలను గుర్తు చేసుకుని విలువైన విషయాలు చెప్పడం జరిగింది.విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించి మేమెంటోలను అందజేశారు. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా పాఠశాల అభివృద్ధి కోసం గుర్తుగా ఏదో ఒకటి చేస్తామని ములకలేడు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సోషల్ సబ్జెక్టు ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం కు ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. అందుకు మిగిలిన విద్యార్థులు అందరూ కూడా తమ వంతుగా సహాయం చేస్తామని చెప్పడం జరిగింది. వేరే గ్రామాల నుండి హాస్టల్ లో ఉండి చదివిన విద్యార్థులు కూడా 15 సంవత్సరాల తర్వాత చదివిన స్కూలును హాస్టల్ ను చూసి తమ జ్ఞాపకాలను ఉపాధ్యాయులతోనూ , తోటి విద్యార్థులతో పంచుకున్నారు. మేము చదివిన హాస్టల్ ఇప్పుడు మూతపడిందని ఎంతోమందికి జీవితాలు ఇచ్చిన హాస్టల్ను చూసి నిరుత్సాహపడ్డారు .చివర్లో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడు పూర్వవిద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి డాన్స్ చేసి ఈ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా జరుపుకున్నారు.






# 11న జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

## సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ

**యాడికి, డిసెంబర్ 7**డిసెంబర్ 11న తేదీన అనంతపురంలలిత కళాపరిషత్ లో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదివారం సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది వేడుకలలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుసి,జాఫర్ తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లాలో వంద సంవత్సరాల కాలంలో కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసిన ఆణిముత్యాల్లాంటి కమ్యూనిస్టు యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ వంద సంవత్సరాలలో అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. సిపిఐ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర భాగాన నిలిచిందని,




ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయం కోసం, ఉద్యమిస్తూనే మతోన్మాద విధానాలను ఎండగట్టిం దన్నారు. జిల్లాలో లక్షలాది ఎకరాల శివాయి జమా భూములు పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టుల దే నన్నారు. భూస్వాము లకు ఎదురొడ్డి పేద ప్రజలకు దాదాపు లక్ష ఎకరాల భూమిని పంచిన ఘనత సిపిఐ దన్నారు.అంతేకాకుండా సాగునీరు, తాగునీరు సాగునీటి ప్రాజెక్టుల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయడానికి, కృష్ణ జలాల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ పార్టీని అనంతపురం జిల్లాలో తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖర్ రెడ్డి బలోపేతం చేశారన్నారు. అనంతర కాలంలో ఐదు కళ్ళు సదాశివన్,వీకే ఆదినారాయణ రెడ్డి ,జిల్లాలో పేదల కోసం అలుపెరుగని ఎన్నో పోరాటాలను నిర్వహించారన్నారు. 1948 సంవత్సరంలో సిపిఐ పార్టీ మొదటి జిల్లా మహాసభ ఉరవకొండలో నిర్వహించడం జరిగిందన్నారు. ఉరవకొండ ప్రాంతంలో కూడా రాకెట్ల నారాయణరెడ్డి, చాయపురం రంగన్న, కోటిరెడ్డి లాంటి ఎంతోమంది యోధులు కమ్యూనిస్టు పార్టీ లో చురకైన నాయకులుగా పనిచేసి పేదల పక్షాన నిలబడ్డారన్నారు. ఆణిముత్యాల కుటుంబాలకు అందరికీ డిసెంబర్ 11న జరిగే శతాబ్ది ఉత్సవాల్లో సత్కరించడం జరుగుతుందన్నారు. అనంతపురంలో జరిగే ఈ ఉత్సవాలకు పార్టీ శ్రేణులు అభిమానులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .

# రామసముద్రం మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్

**రామసముద్రం, డిసెంబర్ 7,** రామసముద్రం మండల నూతన ఎస్సైగా ఆదివారం దిలీప్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.పోలీస్ సిబ్బంది అయనకు ఘనస్వాగతం పలికారు.అనంతరం అర్చకులు పోలీస్ కార్యాలయం నందు పూజలు నిర్వహించారు.ఎస్సై దిలీప్ కుమార్ ఇంతకుముందు తంబళ్లపల్లె నియోజకవర్గం ముదివేడు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించారు. రామసముద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై రమేష్ బాబు రాయచోటి సైబర్ క్రైమ్ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై దిలీప్ కుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ మద్యం, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక ద్రుష్టి సారిస్తామన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.



# తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకులు మృతి





**హైదరాబాద్, డిసెంబరు7 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు ప్రమాదాల నివారణపై ఎంతగానో అవగాహన కల్పిస్తున్నాయి. కొంతమంది వాహనదారులు అత్యంత వేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆయా ఘటనల్లో వాహనదారులు మృతిచెందుతుండటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా హైదరాబాద్‌లో మరో ఘోర ప్రమాదం జరిగింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు పోలీసులు వెల్లడించారు.లాలాగూడ పీఎస్ పరిధి లాలాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డివైడర్‌ను కారు అత్యంత వేగంతో వచ్చి బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో నలుగురు యువకులు ఉన్నారు. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో గాయపడిన మరో ఇద్దరు యువకులను హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.ఈ ఘటనలో మృతిచెందిన వారు మల్కాజ్‌గిరికి చెందిన హర్షిత్ రెడ్డి(22), చెంగిచర్లకు చెందిన శివమణి (23)గా గుర్తించారు. నలుగురు స్నేహితులు కీసర నుంచి తార్నాకాకు టిఫిన్ చేసేందుకు వెళ్తుండగా ఈఘటన జరిగింది.ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం జరగడంతో లాలాపేటలో ట్రాఫిక్ స్థంభించింది. రోడ్డుకు అడ్డంగా ఉన్న కారును పోలీసులు పక్కకు పెట్టి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# తెలంగాణలో చలి పులి పంజా ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



**హైదరాబాద్ :**తెలంగాణలో చలి పులి పంజా విసురుతోంది. చాలా ఏరియాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. రాబోయే రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బలమైన శీతల గాలులు వీచడం, కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోవడం ఇందుకు ప్రధాన కారణంగా పేర్కొంది. వాతావరణ శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయన్నారు. చల్లని ప్రభావం ముఖ్యంగా రాత్రి, సాయంత్రం, తెల్లవారుజామున అత్యధికంగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెరుగుతున్న చలి తీవ్రత దృష్ట్యా.. పౌరులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ కేంద్రం విజ్ఞప్తి చేసింది.రాష్ట్రంలోని ఏడు జిల్లాలకు నేడు ఎల్లో అలర్ట్ జారీ చేసారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, కామారెడ్డి, నిర్మల్, సంగారెడ్డి జిల్లాల్లో చల్లటి గాలులు తీవ్రంగా వీస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. చల్లని పరిస్థితుల కారణంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు సురక్షితంగా ఉండాలని చెప్పారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలు తప్పనిసరిగా తగినంత వెచ్చని దుస్తులు ధరించాలి, రాత్రి వేళల్లో బయట తిరగడం తగ్గించాలని..వృద్ధులు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.చల్లని గాలులు, తక్కువ ఉష్ణోగ్రతల వల్ల ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులు, వాహనదారులు, సామాన్య ప్రజలు కూడా అదనపు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉదయం వేళల్లో రోడ్లపై పొగమంచు ప్రభావం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి వాహనదారులు నెమ్మదిగా అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు చలికి తగిన విధంగా దుస్తులు ధరించి సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైతే ప్రజలు వేడి ప్రాంతాల్లో నివాసం ఉండటం మంచిదన్నారు. రాబోయే రోజుల్లో చలి తీవ్రత మరింత పెరుగుతుందని ప్రజలు అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇప్పటికే హైదరాబాద్ నగరంతో పాటు చాలా ప్రాంతాల్లో 15 డిగ్రీలకు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్నారు.

# వరంగల్ జిల్లాలో పోలీసుల అత్యుత్సాహం బీఆర్ఎస్ ప్రచార రథం అడ్డుకుని వేధింపులు



**వరంగల్ జిల్లా:** పంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, పోలీసులు అత్యుత్సాహం చూపించారు. బీఆర్ఎస్ ప్రచార రథాన్ని అడ్డుకుని డ్రైవర్‌ను వేధింపులకు గురిచేశారు. కాంగ్రెస్ ప్రచారమయ్యేంత వరకు బీఆర్ఎస్ ప్రచార రథం తిరగకూడదని పోలీసులు హుకుం జారీ చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియోజకవర్గమైన వర్ధన్నపేటలోని పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది.పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏను గల్లు గ్రామంలో తిరుగుతున్న బీఆర్ఎస్ ప్రచార రథాన్ని పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ప్రచా ర రథాన్ని అడ్డుకుని డ్రైవర్‌ను వేధింపులకు గురిచేశారు. గ్రామంలో కాంగ్రెస్ ప్రచారం అయి పోయేవరకు బీఆర్ఎస్ ప్రచార రథం తిరగకూడదని పోలీసులు హుకుం జారీ చేశారు. ఇదిలా ఉంటే పర్వతగిరి మండలం మాల్యా తండాలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ వ్యవసాయ మార్కెట్‌లో కాంగ్రెస్ ప్రచారం చేశారు. అయినప్పటికీ ఎన్నికల అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

# కేయూ విద్యార్థులకు ఉప్మాలో పురుగులు




**హనుమకొండ చౌరస్తా :** కాకతీయ విశ్వవిద్యాలయం(కామన్ మెస్‌లో విద్యార్థులకు పురుగుల టిఫిన్ పెట్టడంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఆదివారం ఉదయం ఉప్మా (నాటు రవ్వ) లో పురుగులు రావడంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. హాస్టల్ డైరెక్టర్‌ను తొలిగించాలని డిమాం డ్ చేస్తూ విద్యార్థులు నిరసన తెలిపారు.వర్సిటీ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో హాస్టల్ డైరెక్టర్ విద్యార్థులకు నాణ్యమైన టిఫిన్, భోజనం అందించడంలేదని ఆందోళనకు దిగారు. గతంలో కూడా నాసిరకం భోజనం పెడుతున్నారని, ఉడికి ఉడకని అన్నం, నీళ్ల చారు, మెనూ పాటించడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉన్నతవిద్య కోసం కాకతీయ యూనివర్సిటీకి వచ్చే విద్యార్థులు తిండి కోసం ఇబ్బందులు తప్పడంలేదని, ఇప్పటికైనా యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ ద ృష్టి సారించి చర్యలు చేపట్టాలని కోరారు.

# పంచాయతీ ఎన్నికల బరిలో మాజీ మంత్రి తండ్రి




**సూర్యాపేట జిల్లా :** రాష్ట్రంలో స్థానిక ఎన్నికల సందడి జోరుగా సాగుతోంది. ఓ వైపు గ్రామాభివృద్ధికి యువత ఉత్సాహంగా నామినేషన్లు దాఖలు చేస్తుంటే.. మరోవైపు జీవితానుభవం ఉన్న వృద్ధులు సైతం పెద్ద సంఖ్యలో బరిలోకి దిగుతుండటం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో వృద్ధులు నామినేషన్లు వేయగా... మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి 95 ఏళ్ల వయసులో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం అత్యంత ఆసక్తికరంగా మారింది.మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తండ్రి అయిన రామచంద్రారెడ్డి, 95 ఏళ్ల వయసులో సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన పుట్టి పెరిగిన సూర్యాపేట జిల్లా నాగారం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేస్తున్నారు. వయసును ఏమాత్రం లెక్క చేయకుండా రామచంద్రా రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ.. వారితో సరదాగా ముచ్చటిస్తూ, తనకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా రామచం ద్రారెడ్డి మాట్లాడుతూ.. తన శేష జీవితాన్ని గ్రామాభివృద్ధికి అంకితం చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. 95 ఏళ్లుగా నాగా రం గ్రామాన్ని దగ్గరుండి చూస్తున్నానని.. గ్రామానికి కావాల్సిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు తన విజయానికి కృషి చేయాలని కోరుతున్నారు. కాగా, ఆయనకున్న అపార అనుభవం, గ్రామంపై ఉన్న పట్టు సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధిం చడానికి దోహదపడుతుం దని ఆయన అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రామచంద్రారెడ్డి ఎన్నికల ప్రచారంలో ఆయన కుమారుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సైతం చురుకుగా పాల్గొంటు న్నారు. తండ్రికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించడం స్థానికంగా రాజకీయ చర్చకు దారితీసింది. అంతేకాకుండా.. రామచంద్రా రెడ్డి ప్రచారంలో పాల్గొంటున్న వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతు న్నాయి. ఒకవైపు ఈ వయసులో కూడా గ్రామం కోసం ఆయన చూపిస్తున్న నిబద్ధతను కొందరు ప్రశంసిస్తుంటే, మరోవైపు యువతకు అవకాశం ఇవ్వొచ్చు కదా అనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. రాజకీయాలు, అధికారం కుటుంబాలకే పరిమి తం అవుతు న్నాయనే చర్చకు ఈ నామినేషన్ దారి తీసింది.

# రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలన కోదండరాం ఎన్ని మార్కులు ఇచ్చారంటే




**హైదరాబాద్ :**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా.. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు, ముఖ్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వానికి తాను 'డిస్టింక్షన్'తో మార్కులు వేస్తున్నట్లుగా వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలలో కొన్నింటిని మరింత మెరుగు అభిప్రాయపడ్డారు.మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓటమి తర్వాత ప్రజల్లోకి రాకపోవడంపై కోదండరాం స్పందించారు. కేసీఆర్ రాజకీయ శైలి మొదటి నుంచి అలాగే ఉంటుందని తాను అమలు చేయాలనుకునే రాజకీయ వ్యూహాలను ఒకే చోట కూర్చుని నిర్వహించే వైఖరి ఆయనకు ఉందని అన్నారు. అయితే, కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే తెలంగాణ రాజకీయాల్లో మరింత మంచి వాతావరణం నెలకొంటుందని ఆయన సూచించారు. అలాగే, కవిత కేసీఆర్ కుటుంబం నుంచి బయటకు రావడం అనేది బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను స్పష్టంగా చూపిస్తుందని పేర్కొన్నారు. ఆమె లేవనెత్తే ప్రశ్నలకు బీఆర్ఎస్ నేతలే సమాధానం చెప్పాలన్నారు.టీజేఎస్ పార్టీ కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా కొనసాగుతోందని కోదండరాం స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తమకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నామని, నామినేటెడ్ పదవులు కూడా ఇస్తారనే ఆశతో తమ పార్టీ శ్రేణులు ఉన్నాయని తెలిపారు. ఇక ప్రాజెక్టుల విషయానికొస్తే.. తుమ్మడిహట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించడం సరైన చర్య అని ఆయన సమర్థించారు. మేడిగడ్డ మరమ్మత్తులను నిపుణుల సూచనల మేరకు మాత్రమే ప్రభుత్వం చేపట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 'హైడ్రా' ద్వారా చెరువుల పునరుద్ధరణ జరుగుతోందని ఈ కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కోదండరాం అన్నారు.మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టుపై కోదండ రాం మాట్లాడుతూ.. కూల్చివేతల కంటే ముందుగా అక్కడ నివసిస్తున్న ప్రజలకు పునరావాసం కల్పించి, ప్రక్షాళన మంచిదేనన్న భరోసా ఇచ్చి ఉంటే ఈ ప్రాజెక్టు ఉద్దేశం ప్రజలకు అర్థమయ్యేదన్నారు. అలా జరగకపోవడం వల్లే గందరగోళం నెలకొందని ఆయన విశ్లేషించారు. హెచ్ఎల్‌టీ పాలసీ ఉద్దేశం మంచిదని ఆ పాలసీ ద్వారా కాలుష్య కారక పరిశ్రమల తరలింపు జరుగుతుందని తద్వారా ఆ భూములను ప్రజా వినియోగం కోసం ఉపయోగించుకోవచ్చని కోదండరాం అభిప్రాయపడ్డారు. ఇక బీసీ రిజర్వేషన్ల అమలు ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ బాధ్య తగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన పరిధి మేరకు వ్యవహరించిందని, అయితే రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చే అంశాన్ని బీజేపీ ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పాలన ఏరెండేళ్లు ఈ పథకాలు మీకు అందుతున్నాయా




**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి నేటికి సరిగ్గా రెండు సంవత్సరాలు పూర్తయింది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రేవంత్ రెడ్డి సర్కారు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. వాటిలో ముఖ్యంగా గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం, కొత్త రేషన్? కార్డులు తదితర పథకాలు ఉన్నాయి. ఆయా పథకాల ముఖ్య ఉద్దేశం ఏంటి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఎవరికి ఏ మేరకు లబ్ధి జరిగింది అనే విషయాలను ఇప్పుడు చూద్దాం.గృహజ్యోతి : ఈ పథకం కింద దారిద్ర్య రేఖకు దిగువన నివసించే కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచింతగా సరఫరా చేస్తున్నారు.జిల్లాలో లబ్ధి పొందుతున్న వినియోగదారులు :లబ్ధి పొందుతున్న వినియోగదారులు: 1,62,747 ప్రభుత్వం అందించిన రాయితీ : రూ.82.74 కోట్లుఇందిరమ్మ ఇళ్లు: రాష్ట్రంలో సొంతగూడు లే ఎంతో మంది పేదలు ఉన్నారు. అలాంటి వారికి సొంతింటి కలను నెరవేరుస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ మేరకు సర్కార్ కొలువుదీరాక ఈ పథకం కోసం నిధులను కేటాయించి అమలు చేస్తోంది. సొంతింటిని నిర్మించుకునేందుకు అర్హులైన లబ్ధిదారులకు రూ.5 లక్షల సాయాన్ని అందిస్తోంది. ముందుగా సొంత స్థలం ఉన్నవా రికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు : 11,616నిర్మాణంలో ఉన్న ఇళ్లు : 7 వేలుఇప్పటివరకు చెల్లించిన మొత్తం : రూ.100 కోట్లకు పైగా నిధులురైతు రుణమాఫీ : ఎండనకా, వాననకా ఆరుగాలం కష్టపడే రైతన్నలకు మేలు చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకాన్ని తెచ్చింది. జిల్లాలో రైతులు బ్యాంకులు నుంచి తీసుకున్న రుణాలను మాఫీ చేశారు. మరికొంతమంది రైతులకు లబ్ధి జరగాల్సి ఉంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు.రుణమాఫీతో లబ్ధిపొందిన రైతులు : 66,925 లబ్ధిపొందిన మొత్తం : రూ.284.35 కోట్లుమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం : మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. జిల్లావ్యాప్తంగా ఈ స్కీమ్? విజయవతంగా అమలవుతోంది. అటు రూ.500లకే వంటగ్యాస్ పథకాన్ని కూడా అమలు చేస్తున్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు జారీ చేసిన జీరో టికెట్లు: 5.50 కోట్లుప్రభుత్వం వెచ్చించిన మొత్తం: రూ.190 కోట్లుఇప్పటి వరకు పంపిణీ చేసిన వంటగ్యాస్ సిలిండర్లు : 5,58,981ప్రజలకు అందిన రాయితీ: రూ.16,05,11,978 కొత్త రేషన్‌కార్డు లు : అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డుల జారీతో పాటు కుటుంబసభ్యుల పేర్లను కార్డుల్లో చేర్చారు.జిల్లాలో కొత్తగా జారీ చేసిన రేషన్‌కార్డులు : 37 వేలుకుటుంబసభ్యుల పేర్లు జత చేసినవి : సుమారు 60 వేలురాష్ట్రంలో రేషన్ లబ్ధిదారులకు ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో యూనిట్‌కు ఆరుకిలోలు సరఫరా చేస్తున్నారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది నిరుపేదలకు లబ్ధిజరుగుతోందని ప్రభుత్వం చెబుతోంది.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భారీగా పట్టుబడ్డ మందుబాబులు



**హైదరాబాద్, డిసెంబర్ 07:** నగరంలో వారాంతపు తనిఖీల్లో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. శనివారం నిర్వహించిన వారాంతపు తనిఖీలలో మద్యం తాగి వాహనం నడుపుతున్న 474 మందిని పట్టుకున్నారు. వీరిలో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు ఉన్నారు. వీరి తరువాతి స్థానంలో మూడు, నాలుగు చక్రాల వాహన డ్రైవర్లు ఉన్నారు. తొమ్మిది మందిలో ఆల్కాహాల్ లెవెల్స్ చాలా ఎక్కువగా ఉన్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. తాగి వాహనాలు నడపం అనేది అమాయకుల ప్రాణాలకు ముప్పు తెస్తుందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులుహెచ్చరించారుశనివారం 474 మంది మందుబాబులు ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. వారిలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులు - 381 మంది, తరువాత మూడు టైర్ల వెహికల్ డ్రైవర్స్ - 26 మంది, కార్లు వంటి ఇత వాహనదారులు - 67 మంది ఉన్నారు. తొమ్మిది మందిలో 300 ఎంజీ/100 ఎంఎల్ కంటే ఎక్కువ స్థాయి నమోదైంది. ఇది అత్యంత ప్రమాదకరం. వాహనదారులు సేవించిన బ్లడ్ ఆల్కహాల్ కాన్సంట్రేషన్ ఆధారంగా పోలీసులు కేసులను వర్గీకరించారు. పట్టుబడిన వారందరినీ సంబంధిత కోర్టు ముందు హాజరుపరుస్తారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, అమాయక ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమై.. ఎవరైనా మరణిస్తే, భారతీయ న్యాయ సంహిత %--% 2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ నేరానికి గరిష్ఠ శిక్షగా 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.

# రైజింగ్ తెలంగాణ కాదు అవినీతి తెలంగాణ



**హైదరాబాద్, డిసెంబర్ 07:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై బీజేపీ నేతలు నిప్పులు చెరిగారు. ఆదివారం హైదరాబాద్‌లో ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన పేరుతో.. కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలతో కూడిన ఛార్జ్‌షీట్‌ను ఈ కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందరరేగా రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలన.. వంచన పాలన తప్పితే మరొకటి కాదని మండిప డ్డారు.రేవంత్ పాలన 420 అని.. ఆయనది ఫేక్ పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 420 హామీలతో రేవంత్ రెడ్డి.. రాష్ట్రం లో అన్ని సామాజిక వర్గాలను వంచించారని విమర్శించారు. ఈ హామీలపై తెలంగాణ ప్రజలతోపాటు బీజేపీ సైతం ప్రశ్నిస్తోందని స్పష్టం చేశారు. ప్రశ్నిస్తున్న సమాజానికి సమాధానం చెప్పాల ంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సూచించారు. రేవంత్ రెడ్డికి చిత్త శుద్ధితోపాటు నిజాయితీ ఉంటే ఒక్కొక్క ప్రశ్నకు జవాబు చెప్పాలన్నారు. మోసం చేయడం.. ప్రజల ద ృష్టిని మళ్లించడం సీఎం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్యని ఎంపీ లక్ష్మణ్ అభి వరి?ంచారు. రైజింగ్ తెలంగాణ అంటే ఏమిటో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు.రైజింగ్ తెలంగాణ.. డ్రగ్స్ కల్చర్‌గా మారిపోయిందని, రైజింగ్ తెలంగాణలో గన్ కల్చర్ పెరిగిపోయిందంటూ ఆరోపించారు. పట్టపగలే పోలీసులను కాల్చి పడేస్తున్న పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. పోలీసులకే దిక్కు లేదు, లా అండ్ ఆర్డర్ కుప్పకూలిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గన్, డ్రగ్స్, ఆన్ లైన్ గేమ్, ల్యాండ్ మాఫియా కల్చర్లలో రాష్ట్రం కూరుకుపోయిందన్నారు. రైజింగ్ తెలంగాణ కాదు ఇది అవినీతి తెలంగాణ అంటూ ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

# కోహ్లీ మరో ఘనత ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డుల్లో నంబర్ 2



వన్డే ఫార్మాట్లో రెచ్చిపోయి ఆడుతున్న విరాట్ కోహ్లీ ) మరో ఘనత సాధించాడు. దక్షిణాఫ్రికాపై రెండు వన్డేల్లో శతకాలతో చెలరేగిన విరాట్.. వైజాగ్‌లో అర్ధ శతకంతో మెరిసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' () అవార్డుకు ఎంపికకయ్యాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో విరాట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలవడం ఇది పన్నెండోసారి. దాంతో.. వన్డేల్లో అత్యధిక పర్యాయాలు ఈ అవార్డు గెలుచుకున్న రెండో క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు విరాట్. 11 పర్యాయాలు ఈ అవార్డు అందుకున్న శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య (ను కోహ్లీ అధిగమించాడు.ఫార్మాట్ ఏదైనా సరే క్రీజులో ఉంటే పరుగుల వరదే అన్నట్టుగా ఆడే విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. తనకు ఎంతో అచ్చొచ్చిన ఈ ఫార్మాట్‌లో రికార్డు సెంచరీలు బాదిన కోహ్లీ.. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ విజయాలతోనూ రికార్డు నెలకొల్పాడు. దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో 302 రన్స్‌తో 12వసారి ఈ అవార్డు పట్టేశాడీ మాజీ కెప్టెన్. అయితే.. వన్డేల్లో అత్యధిక పర్యాయాలు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌లు గెలుపొందిన రికార్డు సచిన్ టెండూల్కర్ () పేరిట ఉంది.క్రికెట్ గాడ్‌గా కోట్లాది మంది గుండెల్లో కొలువైన సచిన్ తన కెరీర్లో 15 సార్లు ఈ అవార్డును అందుకున్నాడు. ప్రస్తుతం భీకర ఫామ్‌లో ఉన్న కోహ్లీ.. మరో నాలుగైదు సిరీస్‌లు ఆడితే మాస్టర్ బ్లాస్టర్ రికార్డు బ్రేక్ చేయడం ఖాయం. ఇప్పటికే వన్డే సెంచరీల్లో సచిన్‌ను దాటేసిన కోహ్లీ.. రాంచీలో 52వ వన్డే శతకంతో అంతర్జాతీయ క్రికెట్ ఒక ఫార్మాట్లలో అత్యధిక సెంచరీల వీరుడిగా అవతరించాడు. అయితే.. ఇప్పటికైతే వచ్చే వరల్డ్ కప్ 027)లో ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు విరాట్.

# గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి పెట్టుబడుల వరద



**లక్ష కోట్ల రూపాయలకు చేరిన ఆస్తులు**

గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నప్పటికీ పెట్టుబడిదారులు మాత్రం వెనుకంజ వేయడం లేదు. ప్రస్తుతం గోల్డ్ ఈటీఎఫ్ ఆస్తుల విలువ లక్ష కోట్ల రూపాయల మార్క్‌ను అధిగమించిందని జెరోధా ఫండ్ హౌజ్ తన నివేదికలో వెల్లడించింది. గోల్డ్ ఈటీఎఫ్‌లు పారదర్శకంగా ఉండటం, పన్ను సమర్థవంతమైన పెట్టుబడులుగా ఉండటంతో ఎగబడి ఇన్వెస్ట్ చేస్తున్నారని పేర్కొంది.

**ఈ కీలక మైలురాయికి చేరుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం.** అక్టోబర్ 2004 నుంచి ఈ ఏడాది అక్టోబర్ వరకు గోల్డ్ ఈటీఎఫ్‌ల ఏయూఎం రెండింతలు పెరిగినట్టు వెల్లడించింది. ఒక 2025లోనే గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రూ.27,500 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయని తెలిపింది. గడిచిన ఐదేండ్లలో వచ్చి పెట్టుబడులు ఒక 2025లో ఇన్వెస్ట్ చేయడం విశేషం. రికార్డు స్థాయిలో పెట్టుబడులు పెట్టడం, ధరలు ఆకాశాన్ని అంటుతుండటం, ఈటీఎఫ్‌లపై నమ్మకం పెరగడంతో వంటి కారణాలతో పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుతున్నదని పేర్కొంది. ధరలు పెరగడంతోపాటు డిజిటల్ ఇన్వెస్ట్‌మెంట్లపై నమ్మకం పెరుగుతుండటం ఇందుకు కారణమని విశ్లేషించింది.

**భారీగా పుంజుకున్న ఇన్వెస్టర్లు**

భౌతిక బంగారంతో పోలిస్తే గోల్డ్ ఈటీఎఫ్‌లపై దీర్ఘకాల మూలధన లాభాలపై పన్ను 12.5 శాతంగా వసూ లు చేస్తుండటంతో కూడా పెట్టుబడులు పుంజుకోవడానికి ప్రధాన కారణమని తెలిపింది. దీంతో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు పెట్టేవారు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నారు. అక్టోబర్ 2020లో 7.83 లక్షల మంది ఇన్వెస్ట్ చేయగా. .అదే ఈ ఏడాది అక్టోబర్ నాటికి 95 లక్షలకు చేరుకున్నారు. గోల్డ్ ఈటీఎఫ్‌లు 83 టన్నుల గోల్డ్‌ను కలిగివున్నాయి. పసిడి ఈటీఎఫ్‌ల తోపాటు వెండి ఈటీఎఫ్‌లకు ఇప్పుడిప్పుడే ఆదరణ పెరుగుతున్నది.

**1.30 లక్షల దిగువకు పుత్తడి**

బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. గత నాలుగు రోజులుగా పెరుగుతూ వచ్చిన పుత్తడి శనివారం కాస్త శాంతించింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.540 తగ్గి రూ.1,30,150కి పడిపోయింది. అంతకుముందు ఇది రూ.1,30, 690గా ఉన్నది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.500 తగ్గి రూ.1,19,300గా నమోదైంది. అలాగే కిలో వెండి రూ.1,95,900 వద్ద స్థిరంగా ఉన్నది.

# చివరి వన్డేలో శతకం తర్వాత జైస్వాల్ సంచలన నిర్ణయం




విశాఖ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో 9 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో యంగ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్ సూపర్ సెంచరీ(116) చేసిన సంగతి తెలిసిందే. ఓపెనర్ గా వచ్చి.. స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో చక్కటి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ మ్యాచ్ విజయంతో భారత్ 2-1తో వన్డే సిరీస్ ను కైవసంచేసుకుంది. ఇది ఇలా ఉంటే సూపర్ సెంచరీ తర్వాత జైస్వాల్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నాడు.తన దేశవాళీ జట్టు ముంబై తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ 2025లో ఆడాలని జైస్వాల్ నిర్ణయించుకున్నాడు. ఈ విషయాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్ సీనియర్ అధికారి ఒకరు ధృవీకరించారు. జైస్వాల్ లో చివరిగా 2023-24 ఎడిషన్‌లో కనిపించాడు. ఈ టోర్నీలో అతడికి మంచి రికార్డు ఉంది. 26 ఇన్నింగ్స్‌ల్లో 136.42 స్ట్రైక్‌రేట్‌తో 648 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉండటం గమన్హారం. డిసెంబర్9 నుంచి సౌతాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులో జైస్వాల్‌కు చోటు దక్కలేదు. జైస్వాల్‌కు గత కొంతకాలంగా అంతర్జాతీయ టీ20 మ్యాచుల్లో అవకాశాలు రావడం లేదు. అభిషేక్ శర్మ విధ్వంసకర ప్రదర్శనలతో జైస్వాల్ స్థానాన్ని ఆక్రమించాడని క్రీడా నిపుణులు చెబుతున్నారు.ఇదిలా ఉంటే టీమిండియా వెటరన్ స్టార్ రోహిత్ శర్మకూడా సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో ఆడతాడని ప్రచారం జరుగుతుంది. టెస్ట్, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ ఈ ఈ టోర్నీ ఆడేందుకు సుముఖత వ్యక్తం చేశాడని సమాచారం. రోహిత్ కానీ జైస్వాల్ కానీ ముంబై జట్టుకు ఎప్పుడు అందుబాటులోకి వస్తారనే దానిపై మాత్రం అధికారిక సమాచారం లేదు. 2025లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో ఉన్న ముంబై ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో 5 విజయాలు సాధించి గ్రూప్-ఏలో టాపర్‌గా కొనసాగుతుంది. ముంబై తమ చివరి గ్రూప్ మ్యాచ్‌ను డిసెంబర్ 8న ఒడిషాతో ఆడనుంది.

# జీరో బ్యాలెన్స్ బ్యాంక్ ఖాతాలు ఉన్నవారికి ఆర్‌బీఐ శుభవార్త అదేంటో తెలిస్తే ఎగిరి గంతులేస్తారు




సాధారణ కస్టమర్లకు ఉపశమనం కలిగించేలా బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలో రిజర్వ్ బ్యాంక్ () గణనీయమైన మార్పులు చేసింది. ఈ మార్పులలో అపరిమిత నెలవారీ డిపాజిట్లు, ఎటువంటి పునరుద్ధరణ రుసుము లేకుండా ఉచిత ఏటీఎం లేదా డెబిట్ కార్డ్ వినియోగం, సంవత్సరానికి కనీసం 25 పేజీల ఉచిత చెక్‌బుక్, ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్, పాస్‌బుక్ లేదా నెలవారీ స్టేట్‌మెంట్ ఉన్నాయి. ఈ బేసిక్ సేవింగ్స్ బ్యాంకు డిపాజిట్ మార్పులను అమలు చేయడానికి రిజర్వ్ బ్యాంక్ బ్యాంకులకు ఏడు రోజుల సమయం ఇచ్చింది.ఇప్పుడు ఉచిత ఉపసంహరణకు పరిమితి ఎంత ఉంటుంది బ్యాంకులు నెలకు కనీసం నాలుగు ఉచిత ఉపసంహరణలను అనుమతించాల్సి ఉంటుంది. వాటిలో వారి హోమ్ బ్రాంచ్ ఏటీఎంలు, ఇతర బ్యాంకుల లావాదేవీలు కూడా ఉంటాయి. ఈ కొత్త నియమం ప్రకారం.. వంటి డిజిటల్ చెల్లింపు లావాదేవీలు ఉపసంహరణలుగా పరిగణించరు. అంటే ఈ డిజిటల్ లావాదేవీలకు వినియోగదారులకు విడిగా ఛార్జీ విధించరు. ఇప్పటికే ఖాతాదారులు కొత్తగా ప్రవేశపెట్టిన ఫీచర్ల కోసం అభ్యర్థించవచ్చు. అయితే సాధారణ పొదుపు ఖాతాదారులు తమ ఖాతాను ఖాతాగా మార్చుకోవచ్చు. వారికి ఇప్పటికే మరే ఇతర బ్యాంకులో ఖాతా లేకపోతే మార్చుకునేందుకు అవకాశం ఉంటుంది.ఈ కొత్త మార్పులు ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. అయితే బ్యాంకులు వారి అభీష్టానుసారం వాటిని ముందుగానే స్వీకరించవచ్చు. ఆర్బీఐ తన బాధ్యతాయుతమైన వ్యాపార ప్రవర్తనా మార్గాలు, కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇది బ్యాంకులు అందించే బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ) ఖాతాల ఫ్రేమ్‌వర్క్‌ను అధికారికంగా మారుస్తుంది. నెలకు కనీసం నాలుగు సార్లు డబ్బు విత్‌డ్రా చేయడానికి ఎటువంటి ఛార్జీ ఉండదు. వ్యాపారంవంటి డిజిటల్ చెల్లింపులు నాలుగు సమయ పరిమితిలో లెక్కించరు. అంటే స్వైప్ చేసినా ఇతర లావాదేవీలకు ఎటువంటి ఛార్జీలు విధించరు. మీరు సంవత్సరానికి కనీసం 25 పేజీల చెక్ బుక్ సౌకర్యం, ఉచిత ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్, ఉచిత పాస్‌బుక్ లేదా నెలవారీ స్టేట్‌మెంట్ కూడా పొందుతారు. ఏటీఎం, డెబిట్ కార్డులు ఎటువంటి వార్షిక రుసుము లేకుండా అందిస్తాయి బ్యాంకులు.మార్పు ఉద్దేశ్యం ఏమిటి?ఈ మార్పులను అమలు చేయడం ఉద్దేశ్యం %దీూదీణ% ఖాతాలకు ప్రాముఖ్యతను పెంచడం, వాటి ప్రయోజనాలను అర్థం చేసుకోవడం. ఈ కొత్త నియమాలు స్థానిక ప్రాంత బ్యాంకులు, గ్రామీణ సహకార బ్యాంకులు, పట్టణ సహకార బ్యాంకులు, చిన్న ఆర్థిక బ్యాంకులు, చెల్లింపు బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులతో సహా అన్ని బ్యాంకులకు వర్తిస్తాయి.

# ఒక పరుగు తేడాచరిత్రను మార్చేసిన విజయాలు




భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగే వన్డే మ్యాచ్‌లు ఎప్పుడూ హై-ఇంటెన్సిటీ, ఉత్కంఠభరితంగా సాగుతుంటాయి. రెండు జట్ల బలమైన బ్యాటింగ్, అద్భుతమైన బౌలింగ్ కారణంగా అనేక సార్లు మ్యాచ్ ఫలితం చివరి బంతి వరకు తేలకుండా, చాలా తక్కువ పరుగుల తేడాతో తేలింది. కేవలం 1 నుంచి 5 పరుగుల తేడాతో చరిత్ర సృష్టించిన ఆ మర్చిపోలేని మ్యాచ్‌ల గురించి తెలుసుకుందాం.

**1. భారత్ సౌతాఫ్రికా 2010 (జైపూర్) 1 పరుగు తేడా**

2010 ఫిబ్రవరి 21న జైపూర్‌లో జరిగిన మ్యాచ్ అత్యంత థ్రిల్లింగ్ మ్యాచ్‌లలో ఒకటిగా నిలిచింది. భారత్ ముందుగా బ్యాటింగ్ చేసి 299 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సౌతాఫ్రికా చివరి ఓవర్ వరకు పోరాడింది. కానీ భారత బౌలర్లు ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొని కేవలం 1 పరుగు తేడాతో భారత్‌కు అద్భుత విజయాన్ని అందించారు.

**2. భారత్ సౌతాఫ్రికా 2011 (జోహన్నెస్‌బర్గ్) 1 పరుగు తేడా**

2011లో జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన మ్యాచ్‌లోనూ భారత్ అదే చరిత్రను పునరావృతం చేసింది. భారత్ కేవలం 191 పరుగుల సాదాసీదా లక్ష్యాన్నే నిర్దేశించినప్పటికీ, భారత బౌలర్లు మళ్లీ అద్భుతాలు చేశారు. సౌతాఫ్రికా విజయం అంచుకు చేరుకున్నా, చివరికి మరోసారి 1 పరుగు తేడాతో ఓడిపోయింది. తక్కువ స్కోర్ చేసిన మ్యాచ్‌లు కూడా ఎంత ఉత్కంఠభరితంగా ఉంటాయో ఈ మ్యాచ్ నిరూపించింది.

**3. భారత్ సౌతాఫ్రికా 1993 (కోల్‌కతా) 2 పరుగుల తేడా**

భారత క్రికెట్ చరిత్రలోని సువర్ణ అధ్యాయాలను గుర్తుచేసే మ్యాచ్ ఇది. 1993 నవంబర్ 24న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో భారత్ 196 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. సౌతాఫ్రికా గెలుపు వైపు దూసుకెళ్లినా, భారత బౌలర్లు చివరి ఓవర్లలో అద్భుతంగా పుంజుకుని కేవలం 2 పరుగుల స్వల్ప తేడాతో జట్టుకు విజయాన్ని అందించారు.

**4. సౌతాఫ్రికా భారత్ 2022 (కేప్ టౌన్) 4 పరుగుల తేడా**

2022 జనవరి 23న కేప్ టౌన్‌లో జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా విజయం సాధించింది. సౌతాఫ్రికా ఇచ్చిన 288 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత జట్టు దాదాపు గెలిచేసింది. కానీ, చివరి ఓవర్లలో ముఖ్యమైన వికెట్లు కోల్పోవడం వల్ల మ్యాచ్ చేజారిపోయింది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా

**5. సౌతాఫ్రికా భారత్ 2015 (కాన్పూర్) %-% 5 పరుగుల తేడా**

2015లో కాన్పూర్‌లో రిగిన హై-స్కోరింగ్ మ్యాచ్‌లో సౌతాఫ్రికా నెగ్గింది. 304 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్ అద్భుతంగా ఆరంభించినా, కీలక సమయంలో కొన్ని వికెట్లు కోల్పోయింది. ఫలితంగా సౌతాఫ్రికా కేవలం 5 పరుగుల తేడాతో గెలిచి, భారత్‌ను నిరాశపరిచింది.

# బిగ్ అలర్ట్.. జనవరి నుంచి ఈ పాన్ కార్డులు చెల్లవు




ఆధార్ కార్డు, పాన్ కార్డు నేటి కాలంలో అత్యంత ముఖ్యమైన పత్రాలలో ఒకటి. అయితే పాన్ కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేయడం చాలా అవసరం. మీరు ఇంకా లింక్ చేయకపోతే వెంటనే చేయండి. డిసెంబర్ 31 లోపు మీరు మీ ఆధార్-పాన్ కార్డును లింక్ చేయకపోతే జనవరి 1 నుండి పాన్ కార్డు నిష్క్రియంగా మారుతుందని ఆదాయపు పన్ను శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139 ప్రకారం.. ఆధార్-పాన్ కార్డు లింక్ అందరికీ తప్పనిసరి.సమస్య ఏమిటి?మీకు ఆధార్ కార్డు, పాన్ కార్డు లింక్ లేకపోతే పాన్ కార్డు నిష్క్రియం అవుతుంది. దీనివల్ల ఆదాయపు పన్నులు దాఖలు చేయడం, పన్ను వాపసులు, బ్యాంకింగ్ లావాదేవీలు లేదా స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడంలో సమస్యలు తలెత్తవచ్చు. పాన్ కార్డు నిష్క్రియం చేయబడితే %ఞణూ/ఞజూ% మరింత తగ్గించబడుతుంది. అదనంగా సీనియర్ సిటిజన్లకు అందుబాటులో ఉన్న వివిధ రాయితీలు. పొదుపు ఖాతాలు అందుబాటులో ఉండవు. బ్యాంకుల్లో కేవైసీ కారణంగా అకౌంట్ నిలిపివేయవచ్చు.ఈ ఏడాది ఏప్రిల్ 3న మార్గదర్శకాలను జారీ చేసింది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీని ఉపయోగించి పాన్ కార్డులను పొందిన వారు డిసెంబర్ నాటికి ఆధార్-పాన్ కార్డ్ లింక్ చేయడం తప్పనిసరి.సేల్.. ఎన్నడు లేని ఆఫర్లు!ఆధార్-పాన్ లింక్ చేయడం ఎలా?మీరు ఇంటి నుండే మీ ఆధార్-పాన్ కార్డును లింక్ చేసుకోవచ్చు. దీని కోసం మీరు ముందుగా ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ పోర్టల్‌కి వెళ్లాలి.తరువాత లింక్ ఆధార్ ఆప్షన్ పై క్లిక్ చేయండి.

ఇప్పుడు పాన్, ఆధార్ నంబర్, పేరును నమోదు చేయండి.

తర్వాత ని నమోదు చేయండిమీరు సకాలంలో లింక్ చేయకపోతే మీకు రూ.1000 జరిమానా విధించబడుతుంది.ఇప్పుడు లింక్ అభ్యర్థనను సమర్పించండి.మూడు నుంచి ఐదు రోజుల్లో ఆధార్-పాన్ లింక్ అవుతుంది.పాన్ కార్డ్ ఇన్‌యాక్టివ్‌గా ఉంటే ఏమి చేయాలి?

మీ పాన్ కార్డ్ ఇప్పటికే డీయాక్టివేట్ అయి ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.ముందుగా ఆదాయపు పన్ను పోర్టల్‌కి వెళ్లండి.

ఇప్పుడు మీరు ఇ-పే టాక్స్ ద్వారా రూ. 1,000 జరిమానా చెల్లించాలి.

తర్వాత పాన్-ఆధార్ లింకింగ్ ప్రక్రియను పూర్తి చేయండి.

మీ పాన్ కార్డ్ ఇప్పుడు 30 రోజుల్లో యాక్టివేట్ అవుతుంది.

ఈ కాలంలో ఎటువంటి పెద్ద లావాదేవీలు చేయకపోవడమే మంచిది.

# 'మోగ్లీ 2025' ట్రైలర్ విడుదల..

## ఆకట్టుకున్న సుమ తనయుడు రోషన్




ప్రముఖ యాంకర్ సుమ కనకాల తనయుడు, యువ నటుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మోగ్లీ 2025'. ఈ సినిమా విడుదల తేదీని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్నట్టు తెలుపుతూ, సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది.జాతీయ అవార్డు గ్రహీత, 'కలర్ ఫోటో' ఫేమ్ సందీప్ రాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. విడుదలైన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.ఈ సినిమాలో రోషన్ కనకాల సరసన సాక్షి సాగర్ మదోల్కర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, వైవా హర్ష కీలక పాత్రలో కనిపించనున్నారు. టాలీవుడ్ యువ సంగీత సంచలనం కాలా భైరవ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. వినూత్నమైన కథాంశంతో వస్తున్న ఈ సినిమాతో రోషన్ మంచి విజయాన్ని అందుకుంటాడని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.



# హిందీలో స్టార్‌డమ్ చూపిస్తేనే గౌరవం

ఇస్తారని వ్యాఖ్య లేకపోతే కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా దొరకదని విమర్శ

భాషతో సంబంధం లేకుండా పాన్-ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ బాలీవుడ్ పనితీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందీ, మలయాళ చిత్ర పరిశ్రమల మధ్య పని సంస్కృతిలో చాలా వ్యత్యాసం ఉందని ఆయన అన్నారు. హిందీలో పెద్ద స్టార్ అనిపించుకోకపోతే తీవ్రమైన నిర్లక్ష్యానికి గురికావాల్సి వస్తుందని తన అనుభవాలను పంచుకున్నారు. ఓ తాజా ఇంటర్వ్యూలో దుల్కర్ మాట్లాడుతూ.. "బాలీవుడ్‌లో నటించేటప్పుడు, నేను స్టార్ అని అందరినీ నమ్మించాల్సి వచ్చేది. నా చుట్టూ ఇద్దరు వ్యక్తులు ఎప్పుడూ ఉండేవారు. మనం లగ్జరీ కారులో వస్తేనే మనల్ని స్టార్‌గా గుర్తిస్తారు. అలా లేకపోతే సెట్‌లో కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా ఇవ్వరు, మానిటర్ చూడటానికి కూడా స్థలం కేటాయించరు" అని అన్నారు. 2018లో 'కార్వాన్' చిత్రంతో దుల్కర్ హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టారు.మలయాళ చిత్ర పరిశ్రమ ఇందుకు పూర్తి భిన్నంగా ఉంటుందని దుల్కర్ వివరించారు. "మా ఇండస్ట్రీలో సినిమాలకు ఎక్కువ ఖర్చు ఉండదు. ఇక్కడ లగ్జరీకి ఎవరూ ప్రాధాన్యం ఇవ్వరు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో షూటింగ్ చేస్తాం. చాలా వస్తువులు ఇంటి నుంచే తెచ్చుకుంటాం" అని రెండు పరిశ్రమల మధ్య ఉన్న తేడాను స్పష్టం చేశారు.ఇక దుల్కర్ సినిమాల విషయానికొస్తే, ఆయన ఇటీవలే 'కాంత' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా డిసెంబర్ 12 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానున్నట్లు తెలుస్తోంది.



# మరణాలను మీమ్స్‌గా మార్చడం పాపం


## : జాన్వీ కపూర్ ఆవేదన

అతిలోక సుందరి, దివంగత శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో నెలకొన్న ఓ దారుణమైన ధోరణిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖుల మరణాలను సైతం వినోదం కోసం మీమ్స్‌గా మార్చే సంస్కృతిపై ఆమె తీవ్రంగా స్పందించారు. ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ తీరు మానవ నైతికతను దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.తన తల్లి శ్రీదేవి మరణం గురించి మాట్లాడాల్సి వచ్చిన ప్రతీసారి ఎంతో జాగ్రత్తగా ఉంటానని జాన్వీ తెలిపారు. "అమ్మ మరణాన్ని అడ్డం పెట్టుకుని పబ్లిసిటీ సంపాదించుకోవాలని చూస్తున్నానని ప్రజలు అనుకుంటారేమోనన్న భయంతో చాలాసార్లు ఆ విషయంపై మాట్లాడటానికే వెనుకాడాను. ఆ సమయంలో నేను అనుభవించిన బాధ, భావోద్వేగాలు పూర్తిగా వ్యక్తిగతమైనవి. వాటిని మాటల్లో చెప్పలేను" అని ఆమె తన ఆవేదనను పంచుకున్నారు. ప్రస్తుత జర్నలిజం, సోషల్ మీడియా తీరు ప్రమాదకరంగా మారుతోందని జాన్వీ అన్నారు. "ఇటీవల ధర్మేంద్ర గారు చనిపోయారంటూ వదంతులు సృష్టించి, దానిపైనా మీమ్స్ చేశారు. ఒకరి మరణాన్ని మీమ్‌గా మార్చడం ఎంతో పాపం. ఈ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది" అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

2018 ఫిబ్రవరి 24న దుబాయ్‌లోని ఓ హోటల్‌లో బాత్‌టబ్‌లో ప్రమాదవశాత్తు పడి శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆ విషాదం జరిగిన కొద్ది నెలలకే జాన్వీ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. తల్లిని కోల్పోయిన బాధలో ఉన్న తమ కుటుంబాన్ని మీడియా ప్రశ్నలు, సోషల్ మీడియా మీమ్స్ మరింత వేదనకు గురిచేశాయని ఆమె గుర్తుచేసుకున్నారు.

# యానిమల్ ఛాన్స్ వచ్చివుంటే తిరస్కరించే దాన్ని

## : రసిక దుగల్




బాలీవుడ్ నటి రసిక దుగల్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచింది. పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే సినిమాలను తాను ఎప్పటికీ అంగీకరించబోనని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా బాలీవుడ్‌లో భారీ విజయం సాధించిన 'యానిమల్' వంటి సినిమా ఆఫర్ తనకు వస్తే తాను 'నో' చెప్పేదానినని తెలిపింది. 'మీర్జాపూర్', 'ఢిల్లీ క్రైమ్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రసిక దుగల్.. సినిమాలను ఎంచుకునే విషయంలో తన విధానాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది. నేను ఎంచుకునే ప్రతి సినిమా యొక్క రాజకీయాలు నాకు చాలా ముఖ్యం. కేవలం పైపైన చూడడం కాకుండా, అది నా నిర్ణయాలకు మూలస్తంభంగా నిలుస్తుంది. ఒకవేళ నాకు 'యానిమల్' వంటి సినిమాలో అవకాశం వచ్చి ఉంటే దానికి నేను ఖచ్చితంగా 'నో' చెప్పేదాన్ని. ఎందుకంటే పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే ప్రాజెక్ట్‌ను నేను ఒకరోజు అంగీకరిస్తానేమోననేదే నా అతిపెద్ద భయం అని రసిక దుగల్ అన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

----------

# బాహుబలి నిర్మాతలతో రామ్..

## కెరీర్ లోనే ఫస్ట్ టైమ్ ఇలా!



: ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని అంటేనే మాస్ స్టెప్పులు, లవర్ బాయ్ లుక్స్ గుర్తొస్తాయి. 'ఇస్మార్ట్' ఎనర్జీతో బాక్సాఫీస్ ను షేక్ చేయడం అతని స్టైల్. అయితే ఎప్పుడూ ఒకే రకమైన కథలు చేస్తే కిక్ ఏముంటుంది? అందుకే ఈసారి రామ్ రూటు మార్చారు. ఆడియెన్స్ ను ఎంటర్టైన్ చేయడం మాత్రమే కాదు, ఈసారి సీటు అంచుల మీద కూర్చోబెట్టి భయపెట్టడానికి రెడీ అవుతున్నారు. ప్రస్తుతం 'ఆంధ్రా కింగ్ తాలూకా' సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న రామ్, తన తర్వాతి సినిమా కోసం ఒక షాకింగ్ డెసిషన్ తీసుకున్నారు. రొటీన్ కమర్షియల్ సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి, కెరీర్ లోనే మొట్టమొదటిసారిగా ఒక 'హార్రర్' కథను ఎంచుకున్నారు. రామ్ పోతినేని హార్రర్ సినిమా చేయడం అంటేనే ఒక సెన్సేషన్. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఏంటంటే.. ఈ సినిమాను నిర్మిస్తోంది సాక్షాత్తూ బాహుబలి లాంటి దృశ్యకావ్యాలను అందించిన 'ఆర్కా మీడియా వర్క్స్'. ఇండియాలోనే టాప్ ప్రొడక్షన్ హౌస్ గా పేరున్న ఆర్కా మీడియా, రామ్ తో సినిమా చేస్తుందంటే ఆ స్కేల్ ఏ రేంజ్ లో ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇంత పెద్ద బ్యానర్, స్టార్ హీరో కాంబినేషన్ లో సినిమా అంటే బడా డైరెక్టర్ ఉంటారని అనుకోవడం సహజం. కానీ ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. ఈ సినిమాతో 'కిషోర్' అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. ఒక డెబ్యూ డైరెక్టర్ చెప్పిన కథకు రామ్, ఆర్కా నిర్మాతలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటే ఆ స్క్రిప్ట్ లో విషయం ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో విరుపాక్ష లాంటి సినిమాలు హార్రర్ జానర్ లో టాలీవుడ్ స్థాయిని పెంచాయి. ఇప్పుడు రామ్ లాంటి స్టార్ హీరో ఈ జానర్ లోకి రావడం కచ్చితంగా మంచి విషయమే. కొత్త దర్శకుడు కిషోర్ ఈ కథను కేవలం భయపెట్టడానికే కాకుండా, ఒక బలమైన ఎమోషన్ తో రాసుకున్నారని ఇన్ సైడ్ టాక్.

# అడల్ట్ కామెడీతో సైక్ సిద్ధార్థ

టాలీవుడ్ యువ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా 'సైక్ సిద్దార్థ'. మిాలాంటి యువకుడి కథ అనేది ఉపశీర్షిక. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తుంది.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com